News Daily

ఎడిటర్ :

B. ఉపేందర్

cknews7484@gmail.com

Visit in :
www.cknewstv.in

CK
చంద్ర కాంత్

NEWS

తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :273 | ఖమ్మం | బుధవారం, నవంబర్ 4, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

కేంద్ర నిధుల సాధనపై
ప్రత్యేక దృష్టి



- కేంద్ర పథకాల నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలి: భట్టి విక్రమార్క
- కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- పథకాల అమలులో శాఖల మధ్య సమన్వయం అవసరం
- నిధుల వినియోగం ద్వారా ప్రజలకు గరిష్ఠ ప్రయోజనం కల్పించాలి

హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల కింద రాష్ట్రానికి రావాల్సిన నిధులను పూర్తిస్థాయిలో రాబట్టడంతో పాటు, అందుబాటులో ఉన్న నిధులను సమర్థంగా వినియోగించుకోవాలని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క అధికారులకు సూచించారు. కేంద్ర నిధులు సకాలంలో విడుదలయ్యేలా సంబంధిత శాఖలతో నిరంతరం సంప్రదింపులు జరపాలని, పథకాల అమలులో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేంద్ర వివరాలు 2లో..

చిన్న పట్టణాలే రేపటి ఆర్థిక శక్తులు

- చిన్న పట్టణాలే అభివృద్ధి చోదకశక్తులు..
- వందలాది సిటీలను గ్రోత్ హబ్‌లుగా మార్చాలి: మోదీ
- పట్టణాభివృద్ధికి రూ.లక్ష కోట్ల అర్బన్ ఛాలెంజ్ ఫండ్
- రూ.21,800 కోట్ల పుణె మెట్రో ప్రాజెక్టు ప్రారంభం
- 26 నగరాలకు విస్తరించిన మెట్రో సేవలు..


రూ.లక్ష కోట్లతో మోదీ మాస్టర్‌ప్లాన్!





ట్రంప్‌కు అగ్నిపరీక్ష..

- అమెరికాలో మొదలైన మధ్యంతర ఎన్నికల పోలింగ్
- అమెరికాలో కీలకమైన మధ్యంతర ఎన్నికల పోలింగ్ ప్రారంభం
- ప్రతినిధుల సభలోని 435, సెనెట్‌లోని 35 స్థానాలకు ఓటింగ్



ఆయుధాల తయారీలో భారత్ దూకుడు

- రక్షణ రంగంలో స్వయం సమృద్ధి లక్ష్యం..
- 2029 నాటికి రూ.3 లక్షల కోట్ల ఉత్పత్తులు!
- రూ.50 వేల కోట్లకు రక్షణ ఎగుమతులు పెంచడమే ధ్యేయం
- పదేళ్లలో భారీగా పెరిగిన దేశీయ రక్షణ ఉత్పత్తులు
- రూ.7.85 లక్షల కోట్లకు చేరిన రక్షణ బడ్జెట్
- సైనిక ఆధునికీకరణకు కేంద్రం ప్రత్యేక ప్రాధాన్యం



జాలమూడిలో దళిత కార్మికుడికి
వేధింపుల పర్వం

- జీతం కావాలంటే రాజీనామా చేయాలంటూ సర్పంచ్
- సర్పంచ్ భర్త బెదిరింపులు - బాధితుడి ఆవేదన
- కార్మికుడి జీతం చెక్కుపై సంతకం పెట్టని సర్పంచ్
- జీతం ఇస్తాం కానీ ఉద్యోగం వదిలి వెళ్లిపో అంటూ ఒత్తిడి - తెర వెనుక భర్త ఆగడాలు

మధిర నవంబర్ 03(సికె న్యూస్)
మధిర మండలం జాలమూడి గ్రామపంచాయతీలో దారుణం వెలుగు చూసింది.
గ్రామపంచాయతీలో పనిచేస్తున్న దళిత బహుళ ప్రయోజన కార్మికుడిని సర్పంచ్ తో పాటు సర్పంచ్ భర్త కూడా కులం పేరుతో దూషిస్తూ, జీతం కోసం వేధిస్తున్నారనే ఆరోపణలు తీవ్ర కలకలం రేపుతున్నాయి.

అసలేం జరుగుతోంది?

జాలమూడి గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న బహుళ ప్రయోజన కార్మికుడు ప్రతిరోజూ పారిశుధ్య పనులతో పాటు పంచాయతీ అప్పగించిన పనులన్నీ చేస్తున్నారు. అయినా గత 11 నెలలుగా అతనికి జీతం అందడం లేదు.జీతం చెక్కుపై సర్పంచ్ సంతకం చేయడం లేదని, అసలు పంచాయతీ వ్యవహారాలన్నీ సర్పంచ్ భర్తే చూస్తున్నారని, ఆయనే ఇష్టారాజ్యంగావ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.
చెక్కుపై సంతకం చేయమని అడిగితే సర్పంచ్ గారు,
ఆమె భర్త కలిసి 'నువ్వు దళితుడివి, నీ ఇష్టం వచ్చింది చేసుకో' అంటూ కులం పేరుతో దూషిస్తున్నారు. నీ జీతం నీకు ఇస్తాం కానీ నువ్వు ఉద్యోగానికి రాజీనామా చేసి వెళ్లిపో అంటూ ఇద్దరూ కలిసి బెదిరింపులకు పాల్పడుతున్నారు. సర్పంచ్ భర్త పంచాయతీకి వచ్చి నన్ను బెదిరిస్తున్నారు" అని బాధిత కార్మికుడు ఆవేదన వ్యక్తం చేశారు.

సర్పంచ్ భర్త పెత్తనం ఏమిటి?

ఎన్నికల్లో గెలిచింది భార్య అయితే, పాలన సాగిస్తున్నది భర్త అనే విమర్శలు జాలమూడిలో బలంగా వినిపిస్తున్నాయి. పంచాయతీ చెక్కుల నుంచి, పనుల కేటాయింపు వరకు అన్నీ సర్పంచ్ భర్తే నిర్ణయిస్తున్నారని, ప్రశ్నించే వారిని బెదిరిస్తున్నారని వార్డు సభ్యులు కూడా చెబుతున్నారు.

అధికారులు స్పందించాలి:

ప్రభుత్వ నిబంధనల ప్రకారం సర్పంచ్ భర్తకు పంచాయతీ వ్యవహారాల్లో జోక్యం చేసుకునే అధికారం లేదు. అయినా భర్త అక్రమంగా జోక్యం చేసుకుంటూ దళిత కార్మికుడిని వేధించడం పట్ల దళిత సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.ఈ విషయంపై జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి వెంటనే స్పందించి, సర్పంచ్ తో పాటు అక్రమంగా పెత్తనం చెలాయిస్తున్న సర్పంచ్ భర్తపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, బాధిత కార్మికుడికి న్యాయం చేయాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



రామ మందిరం విరాళాల కేసుపై స్వతంత్ర విచారణ జరపాలి

- సుప్రీంకోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు చేపట్టాలని డిమాండ్
- 105 చోరీ ఘటనలు.. రూ.79.85 లక్షల రికవరీపై జైరాం రమేశ్ ప్రశ్నలు
- 2020 ఆడిట్ నివేదికలోని లోపాలపైనా విచారణ జరపాలని సూచన



నిరసనలకు హద్దులు ఉండాలి

- ఒకే వేదికపై నిరవధిక ఆందోళనలు ఎలా?: సుప్రీంకోర్టు
- నిరసన హక్కుతో పాటు ఇతరుల ప్రయోజనాలూ ముఖ్యం
- రామ్‌లీలా మైదానం ఆందోళనలపై వ్యాపార సంఘాల పిటిషన్
- నిరసన నిర్వాహకులను కూడా ప్రతివాదులుగా చేర్చాలని సూచన




గత పాలకుల స్వార్థానికి
తెలంగాణ బలి

- రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం
- కేసీఆర్ పాలనలో తెలంగాణ సంపద దోపిడీ.. ప్రజల కష్టాలు గాలికి!
- గత పాలకుల స్వార్థంతో రాష్ట్రానికి తీరని నష్టం..
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తీవ్ర విమర్శలు
- 74 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం.. మరిన్ని ఉద్యోగాలు కల్పిస్తాం
- 8 లక్షలకు పైగా ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ
- ప్రతి అంగుళం భూమికి సర్వే.. భూదార్‌తో యజమానులకు భరోసా
- విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వ ప్రాధాన్యం

ఖమ్మం:

గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో తెలంగాణ సంపదను స్వార్థ ప్రయోజనాల కోసం కొల్లగొట్టారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. తొమ్మిదిన్నరేళ్ల పాటు అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం పేద ప్రజల కష్టాలను పట్టించుకోకుండా, రాష్ట్ర సంపదను తమ స్వలాభం కోసం వివరాలు 2లో..



బయటి శక్తుల ప్రభావానికి లొంగని భారత్-రష్యా స్నేహం

- భారత్-రష్యా బంధం చెక్కుచెదరదు.. బయటి శక్తులతో విడదీయలేరు!
- కాలపరీక్షకు తట్టుకున్న ఇరు దేశాల స్నేహం.. గాంధీ-టాల్‌స్టాయ్ లేఖలతో చారిత్రక అనుబంధం
- 80 ఏళ్ల దౌత్య సంబంధాల వేడుకలకు రష్యా సన్నాహాలు
- ఉక్రెయిన్‌పై రష్యా దాడులు.. అమెరికా సాయం కోరిన జెలెన్‌స్కీ



హైదరాబాద్, సి కె న్యూస్ ప్రతినిధి:
సంప్రదాయ కూచిపూడి నృత్యానికి ప్రపంచ వేదికపై అరుదైన గుర్తింపు లభించింది. కేవలం 12 సంవత్సరాల వయస్సులోనే చిన్నారి రుంకు వైష్ణవి ఏకధాటిగా 12 గంటల పాటు కూచిపూడి నృత్య ప్రదర్శన చేసి ఒకేసారి 12 ప్రపంచ రికార్డులను సాధించి అందరి ప్రశంసలు అందుకుంది.
స్పందన నృత్యకేళి స్కూల్ ఆఫ్ డాన్స్ ఆధ్వర్యంలో కొంపల్లిలోని పియర్సన్ స్కూల్ వేదికగా 'గణ నృత్యం' పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమం కళాభిమానులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రముఖ కూచిపూడి నృత్య గురువు డా. ఎన్. రవికుమార్ రూపొందించిన ఈ వినూత్న కార్యక్రమంలో వైష్ణవి తన అసాధారణ ప్రతిభను చాటుకుంది. మొత్తం 12 గంటల పాటు సాగిన నృత్య ప్రదర్శనలో 122 భంగిమలు, 522 పాటలకు అనుగుణంగా నృత్యం చేసి ప్రేక్షకులను అబ్బురపరిచింది.

కూచిపూడి నృత్యంలో చిన్నారి వైష్ణవి ప్రపంచ రికార్డుల సంచలనం

ఏకధాటిగా 12 గంటల నృత్య ప్రదర్శన.. ఒకేసారి 12 ప్రపంచ రికార్డులు సొంతం

ధృవీకరించిన భారత్ వరల్డ్ రికార్డ్స్ అధ్యక్షుడు, ప్రపంచ రికార్డుల నేషనల్ కోఆర్డినేటర్ లయన్ కె.వి. రమణారావు





ఈ ప్రదర్శనకు గుర్తింపుగా యూనివర్సల్ బుక్ ఆఫ్ రికార్డ్స్, నోబెల్ వరల్డ్ రికార్డ్స్, భారత్ వరల్డ్ రికార్డ్స్, నేషనల్ ఇంటర్నేషనల్ వరల్డ్ రికార్డ్స్ బుక్, అమేజింగ్ కిడ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, కళాకార్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, ఎక్సెలెన్సీ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, ఇండియా ఇంటర్నేషనల్ వరల్డ్ రికార్డ్స్, తెలుగు వరల్డ్ రికార్డ్స్, హై రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, చిల్డ్రన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, ఢిల్లీ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సంస్థలు గుర్తింపు అందించాయి.
ఈ కార్యక్రమానికి భారత్ వరల్డ్ రికార్డ్స్ అధ్యక్షుడు, ప్రపంచ రికార్డుల నేషనల్ కోఆర్డినేటర్ లయన్ కె.వి. రమణారావు ముఖ్య అతిథిగా హాజరై రికార్డుల నమోదును ధృవీకరించారు. మిస్ గార్జియస్ ఇండియా–2026 టైటిల్ విజేత, ప్రపంచ రికార్డుల జ్యూరీ సభ్యురాలు అలిసియా జోసెఫ్, రాష్ట్ర ప్రతినిధి దండు ఉషశ్రీ తదితరులు వైష్ణవి ప్రదర్శనను వీక్షించి 12 ప్రపంచ రికార్డుల గుర్తింపు పత్రాలను అందజేశారు.
ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ తాళ్లూరి, జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు, టీటీడీ బోర్డు సభ్యుడు బొంగూరి మహేందర్ రెడ్డి హాజరై చిన్నారి వైష్ణవి ప్రతిభను, ఆమెకు శిక్షణనిచ్చిన గురువు డా. ఎన్. రవికుమార్ కృషిని అభినందించారు.
అలాగే నెమూరి శంకర్ గౌడ్, ప్రేమ్ కుమార్, అల్లాడి తనీష్, ఎరుకొండ రాజు, కుప్ప శ్రీకాంత్ గౌడ్, జక్క కృష్ణ, నందగిరి సతీష్ కుమార్ తదితర ప్రముఖులు పాల్గొని వైష్ణవిని అభినందించారు.
చిన్న వయస్సులోనే 12 గంటల పాటు ఏకధాటిగా నృత్యం చేయడం వైష్ణవి సాధన, పట్టుదల, అంకితభావానికి నిదర్శనమని పలువురు కొనియాడారు. కూచిపూడి వంటి సంప్రదాయ కళను ప్రపంచస్థాయిలో నిలబెట్టేలా వినూత్న కార్యక్రమానికి రూపకల్పన చేసిన డా. ఎన్. రవికుమార్‌కు, 12 ప్రపంచ రికార్డులు సాధించిన చిన్నారి రుంకు వైష్ణవికి, కార్యక్రమ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. చిన్నారి వైష్ణవి విజయం సంప్రదాయ కళకు గర్వకారణంగా నిలిచింది.



గత పాలకుల స్వార్థానికి తెలంగాణ బలి

-మొదటిపేజీ తరువాయి

వినియోగించుకుందని ఆరోపించారు. గత పాలకుల తీరుతో ప్రజలకు తీరని నష్టం జరిగిందని మండిపడ్డారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలం వీదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని తెల్దారుపల్లిలో పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతల విమర్శలకు ఘాటుగా సమాధానమిచ్చారు. గత బీఆర్ఎస్ పాలనలో రైతులు వరి సాగు చేస్తే ఉరే శరణ్యమన్నట్లుగా మాట్లాడారని మంత్రి విమర్శించారు. రైతుల సంక్షేమం పట్ల గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు బోనస్ అందిస్తూ అన్నదాతలకు అండగా నిలుస్తోందని చెప్పారు. రైతుల సంక్షేమం, పేదల అభ్యున్నతే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తోందన్నారు.

నిరుద్యోగులకు మరిన్ని అవకాశాలు

నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీ మేరకు ఇప్పటికే 74 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని పొంగులేటి వెల్లడించారు. ప్రభుత్వంపై ప్రతిపక్ష నేతలు చేస్తున్న విమర్శలను ఆయన తప్పుబట్టారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ఉద్యోగ నియామకాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ఇక్కడితో ఆగదని, భవిష్యత్తులో మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని నిరుద్యోగ యువతకు భరోసా ఇచ్చారు.



8 లక్షలకు పైగా ఇందిరమ్మ ఇళ్లు

రాష్ట్రంలో అర్హులైన పేదలకు 8 లక్షలకు పైగా ఇందిరమ్మ ఇళ్లను అందించామని మంత్రి తెలిపారు. పేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమాంతరంగా అమలు చేస్తున్నామని వివరించారు.

ప్రతి అంగుళం భూమికి సమగ్ర సర్వే

రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు ప్రభుత్వం సమగ్ర భూసర్వేకు ప్రాధాన్యత ఇస్తోందని పొంగులేటి తెలిపారు. సుమారు 120 ఏళ్ల క్రితం భూముల సర్వేలు జరిగాయని, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా సమగ్ర సర్వే నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి అంగుళం భూమిని సర్వే చేసి, భూమి యజమానులకు చట్టబద్ధమైన భరోసా కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పాలేరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో భూసర్వే చేపట్టాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించినట్లు వెల్లడించారు. మ్యాపులతో కూడిన ఆధునిక సర్వే ద్వారా ప్రతి భూమికి స్పష్టమైన గుర్తింపు కల్పిస్తామని తెలిపారు. ఆధార్ కార్డు మాదిరిగానే ప్రతి భూమికి ప్రత్యేక గుర్తింపు ఉండేలా 'భూదార్' విధానాన్ని అమలు చేసి, భూయజమానులకు భరోసా కల్పిస్తామని స్పష్టం చేశారు. దీనివల్ల భూ యాజమాన్య హక్కుల విషయంలో స్పష్టత ఏర్పడటంతో పాటు భవిష్యత్తులో భూ వివాదాలను తగ్గించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

విద్య, వైద్య రంగాలకు పెద్దపీట

రాష్ట్రంలో విద్య, వైద్య రంగాల అభివృద్ధికి తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. పేదలకు నాణ్యమైన విద్య, మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. సంక్షేమం, అభివృద్ధి, ఉద్యోగ కల్పన, రైతు సంక్షేమం వంటి అంశాల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముందుకు సాగుతామని మంత్రి స్పష్టం చేశారు.

కేంద్ర నిధుల సాధనపై ప్రత్యేక దృష్టి

-మొదటిపేజీ తరువాయి



ప్రాయోజిత పథకాల ద్వారా ప్రజలకు మరింత ప్రయోజనం చేకూరేలా శాఖలవారీగా కార్యాచరణ రూపొందించాలని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల్లో రాష్ట్రానికి రావాల్సిన వాటా, పెండింగ్ నిధులు, తదుపరి విడతల విడుదలకు అవసరమైన ప్రతిపాదనలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని భట్టి సూచించారు. కేంద్రం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతిపాదనలు సమర్పించాలని, అవసరమైన అనుమతులు త్వరగా పొందేలా సంబంధిత కేంద్ర మంత్రిత్వ శాఖలతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు సాంకేతిక కారణాలతో నిలిచిపోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.

నిధుల వినియోగంపై నిరంతర పర్యవేక్షణ

కేంద్ర పథకాల కింద విడుదలైన నిధులు ఏ మేరకు ఖర్చయ్యాయి? ఇంకా ఎంత మొత్తం వినియోగించాల్సి ఉంది? ఏయే పనులు పురోగతిలో ఉన్నాయి? ఎక్కడైనా జాప్యం జరుగుతోందా? అనే అంశాలపై శాఖలవారీగా నివేదికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. నిధుల వినియోగానికి సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ వ్యవస్థల్లో నమోదు చేయాలని, వినియోగ ధ్రువీకరణ పత్రాలను (యుటిలైజేషన్ సర్టిఫికెట్లు) సకాలంలో సమర్పించాలని ఆదేశించారు.

ప్రజలకు నేరుగా ప్రయోజనం చేకూరాలి

కేంద్ర ప్రాయోజిత పథకాలు కేవలం నిధుల ఖర్చుకే పరిమితం కాకుండా అర్హులైన ప్రజలకు నేరుగా ప్రయోజనం చేకూర్చేలా అమలు కావాలని భట్టి స్పష్టం చేశారు. పథకాల లక్ష్యాలు, లబ్ధిదారుల ఎంపిక, పనుల పురోగతి, నిధుల వినియోగం వంటి అంశాలను సమగ్రంగా పర్యవేక్షించాలని సూచించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం మెరుగుపడితే పథకాల అమలు వేగవంతమవుతుందని పేర్కొన్నారు.

పెండింగ్ ప్రక్రియలను త్వరగా పూర్తి చేయాలి

కేంద్ర పథకాల నిధుల విడుదలకు సంబంధించి శాఖల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రక్రియలను గుర్తించి వెంటనే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. నిధుల విడుదల, ఖర్చుల వివరాల నమోదు, బ్యాంకు ఖాతాల నిర్వహణ, తదుపరి విడతల కోసం అవసరమైన ప్రతిపాదనల సమర్పణ వంటి అంశాల్లో స్పష్టమైన కార్యాచరణ ఉండాలని తెలిపారు. ప్రతి శాఖ తన పరిధిలోని పథకాల అమలు పురోగతిని నిరంతరం సమీక్షిస్తూ, నిధులు వృథా కాకుండా ప్రజా అవసరాలకు అనుగుణంగా వినియోగించాలని ఆదేశించారు.

బియ్యం అక్రమ నిల్వలపై కొరడా..
హైదరాబాద్‌లో విజిలెన్స్ తనిఖీలు

కార్ఖానా, ప్యారడైజ్, సరోజినీదేవి రోడ్డులో సోదాలు
తూకాలు, ధరలు, నాణ్యత, బ్రాండ్లపై అధికారుల పరిశీలన
కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు



హైదరాబాద్: నగరంలో బియ్యం అక్రమ నిల్వలు, అధిక ధరల విక్రయాలకు అడ్డుకట్ట వేసేందుకు పౌరసరఫరాల శాఖ విజిలెన్స్ అధికారులు తనిఖీలు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా మంగళవారం కార్ఖానా, ప్యారడైజ్, సరోజినీదేవి రోడ్ ప్రాంతాల్లోని బియ్యం దుకాణాలు, గోదాముల్లో తనిఖీలు నిర్వహించారు. బియ్యం నిల్వలు, నాణ్యత, విక్రయ ధరలు, బస్తాలపై ఉన్న బ్రాండ్ వివరాలు, తూకాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

అక్రమ నిల్వలపై ప్రత్యేక నిఘా

నగరంలో కొందరు వ్యాపారులు బియ్యాన్ని పరిమితికి మించి నిల్వ ఉంచి కృత్రిమ కొరత సృష్టిస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో అధికారులు తనిఖీలు చేపట్టారు. బియ్యం నిల్వలకు సంబంధించిన రికార్డులు, కొనుగోలు, విక్రయ వివరాలను పరిశీలిస్తున్నారు. అనుమతులకు మించి నిల్వలు ఉన్నాయా? బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారా? అనే అంశాలపై ఆరా తీస్తున్నారు.

తూకంలో మోసాలు.. అధిక ధరలపై పరిశీలన

బియ్యం బస్తాలపై ముద్రించిన బరువుకు, వాస్తవంగా ఉన్న బరువుకు తేడా ఉందా? తయారీదారులు ప్రకటించిన గరిష్ఠ చిల్లర ధర (ఎంఆర్‌పీ) కంటే అధిక ధరలకు విక్రయిస్తున్నారా? అనే అంశాలను అధికారులు తనిఖీ చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో బస్తాలపై ముద్రించిన అసలు ధరపై అధిక ధరల స్టిక్కర్లు అంటించి విక్రయిస్తున్నట్లు గత తనిఖీల్లో గుర్తించారు. అనుమతి లేని బ్రాండ్ల పేరుతో బియ్యం విక్రయాలు జరుగుతున్నాయా? అన్న కోణంలోనూ పరిశీలన కొనసాగుతోంది.

రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా చర్యలు

ప్రభుత్వం పేదలకు పంపిణీ చేస్తున్న ప్రజాపంపిణీ వ్యవస్థ (పీడీఎస్) బియ్యం అక్రమంగా సేకరించి, మిల్లుల్లో పాలిష్ చేసి, బ్రాండెడ్ సన్న బియ్యంగా ప్యాకింగ్ చేసి మార్కెట్‌లో విక్రయిస్తున్నారనే ఆరోపణలపైనా అధికారులు దృష్టి సారించారు. రేషన్ బియ్యం నిల్వలు, వాటి మూలాలు, రవాణా వివరాలను పరిశీలిస్తున్నారు. అక్రమంగా నిల్వ ఉంచిన లేదా పక్కదారి పట్టించిన బియ్యాన్ని గుర్తించేందుకు తనిఖీలు కొనసాగుతున్నాయి.

18 వ్యాపార సంస్థలపై చర్యలు.. 11 ఎఫ్ఐఆర్‌లు

ఇటీవల అక్టోబర్ 29 నుంచి 31 వరకు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో పౌరసరఫరాల ఎన్‌ఫోర్స్‌మెంట్ టాస్క్‌ఫోర్స్, తూనికలు--కొలతల శాఖ సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించాయి. ఈ తనిఖీల్లో 25 కిలోల బియ్యం బస్తాలపై 26 కిలోల లేబుళ్ల అంటించడం, తయారీదారుల అసలు ఎంఆర్‌పీపై అధిక ధరల స్టిక్కర్లు వేయడం వంటి అక్రమాలను గుర్తించారు. అవసరమైన ట్రేడ్, జీఎస్టీ, లేబర్, ఎఫ్ఎస్ఎస్ఏఐ అనుమతులు లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తున్న సంస్థలను కూడా గుర్తించారు. ఈ వ్యవహారాల్లో 18 వ్యాపార సంస్థలపై చర్యలు చేపట్టి, సరూర్‌నగర్, జీడిమెట్ల, అల్వాల్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో 11 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు.

తనిఖీలు కొనసాగుతాయి

వినియోగదారులను మోసం చేసే విధంగా తూకాల్లో తేడాలు చూపడం, అధిక ధరలకు విక్రయించడం, రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేయడం వంటి చర్యలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరిస్తున్నారు. నగరంలోని ఇతర ప్రాంతాల్లోనూ తనిఖీలు కొనసాగించి, నిత్యావసర వస్తువుల సరఫరాలో పారదర్శకత ఉండేలా చర్యలు చేపడుతున్నారు.

గొడుగుపల్లిలో ప్రీ ప్రైమరీ పాఠశాలను ప్రారంభించిన, సర్పంచ్ మద్దెల వనజ స్వామి,

| మండల విద్యాధికారి గజ్జల కనకరాజు,



నవంబర్ 03 (సీ కే న్యూస్) చేగుంట : గొడుగు పల్లి గ్రామంలో ప్రీ ప్రైమరి స్థానిక సర్పంచ్ వనజ తో పాటు మండల విద్యాధికారి గజ్జల కనకరాజు ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల్రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి ఉపసర్పంచ్ దుర్గని దీపిక మధుసూదన్ పాఠశాల ఉపాధ్యాయులు మనోజ్ శ్రీనివాస్ రెడ్డి వార్డ్ సభ్యులు సట్ట లింగం నల్ల ఆంజనేయులు యూత్ కాంగ్రెస్ కార్యదర్శి భాను శేఖర్ రెడ్డి నల్ల మల్లేష్, మైపాల్ రెడ్డి అంగన్వాడి టీచర్స్ రేఖ నాగరాణి విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

భూ భారతి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి వేగం పెంచాలి

| భూదాన్ భూముల గుర్తింపు, రీసర్వే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి: అదనపు కలెక్టర్ వినోద్ కుమార్



సీకే న్యూస్ ప్రతినిధి వనపర్తి జిల్లా: భూ భారతి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని, భూదాన్ భూములను గుర్తించి వాటి వివరాలను పోర్టల్‌లో నమోదు చేసే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

మంగళవారం రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ) లోకేష్ కుమార్ జిల్లా అదనపు కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో భూ భారతి, భూదాన్ భూముల గుర్తింపు, భూముల రీసర్వే తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశానికి వనపర్తి జిల్లా కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ వినోద్ కుమార్ హాజరయ్యారు.

అనంతరం జిల్లా రెవెన్యూ అధికారులతో మాట్లాడిన అదనపు కలెక్టర్, భూ భారతి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం త్వరగా పరిష్కరించాలని సూచించారు. భూదాన్ భూములకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించి పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు.

అదేవిధంగా జిల్లాలో కొనసాగుతున్న భూముల రీసర్వే పనులను నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం వేగవంతం చేయాలని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రీసర్వే ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిరుపతయ్య, డీఆర్వో రామ్‌రెడ్డి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, సర్వే ఏడీ శ్రీనివాసులు, ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

చేగుంట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని,

| అన్ని గ్రామాల సర్పంచ్లతో కలిసి, ఎంపీడీవో వినతి పత్రం అందజేసిన, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు సంద్రుగు స్రవంతి సతీష్,



నవంబర్ 03 (సీ కే న్యూస్) చేగుంట : చేగుంట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సాధారణ సమావేశంలో భాగంగా మంగళ వారం నాడు చేగుంట మండల అన్ని గ్రామాల సర్పంచులతో కలిసి చేగుంట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని ఎంపిడిఓ చెన్నారెడ్డి మండల ప్రత్యేక అధికారి హేమ భార్గవి కి అన్ని గ్రామాల సర్పంచులు వినతిపత్రం అందించారు, చేగుంట మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులం అధికారులకు మా మండలంలో ఈ సంవత్సరం వర్షాలు లేకపోవడం వలన తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్నాయి. వర్షాభావం వల్ల పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారు.భూగర్భ జలాలు అడుగంటి తాగునీటికి కూడా ఇబ్బందులు పడుతున్నారు.పశువులకు గ్రాసం, నీరు లేక రైతులు ఆందోళన చెందుతున్నారు. 25 గ్రామాల పంచాయతీల్లో ఉపాధి లేక కూలీలు వలస వెళ్తున్నారు. కావున, తమరు మా మండల పరిస్థితిని స్వయంగా పరిశీలించి, చేగుంట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులకు నష్టపరిహారం, తాగునీటి సరఫరా, ఉపాధి హామీ పనులు కల్పించి ఆదుకోవాలని చేగుంట మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్ ల తరపున వేడుకుంటున్నాము.

అన్నదాత ఆశలపై వాన దెబ్బ..

- ఆగని వర్షం.. ఆగని రైతు కన్నీరు!
- కోతకు వచ్చిన వరి నీటిపాలు..
- నల్లబారుతున్న పత్తి..
- మొలకెత్తుతున్న పెసర పంట..
- మిర్చి రైతులకు మాత్రం ఊరట



సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ నవంబర్ 03 2026: ఆరుగాలం కష్టపడి పంటలు పండించి చేతికందే సమయంలో ఆదాయం వస్తుందని ఆశించిన రైతన్నకు ప్రకృతి మరోసారి పరీక్ష పెడుతోంది. సోమవారం రాత్రి నుంచి జిల్లావ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు అన్నదాతలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. మురసు తుపాను ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు పంట పొలాలు నీటితో నిండిపోతుండగా, కోతకు సిద్ధంగా ఉన్న వరి పంట నీటిపాలవుతోంది. తెల్ల బంగారంగా పేరొందిన పత్తి పంట వర్షపు నీటికి తడిసి నల్లబారుతుండటంతో రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి నెలకొంది. పెట్టుబడుల కోసం అప్పులు చేసి, ఎరువులు, విత్తనాలు, కూలీల ఖర్చులు భరించి పంటను కాపాడుకుంటూ వచ్చిన రైతులకు ప్రస్తుత వర్షాలు తీరని ఆవేదన మిగులుస్తున్నాయి. కోతకు వచ్చిన వరి పంట పొలాల్లో వర్షపు నీరు నిలిచిపోవడంతో ధాన్యం నాణ్యత దెబ్బతినే ప్రమాదం ఏర్పడింది. వర్షాలు ఇలాగే కొనసాగితే పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం పడటమే కాకుండా, చేతికొచ్చే ఆదాయం కూడా తగ్గిపోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

పత్తి పంటకు వర్షాలు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయి. పత్తి కాయలు తడిసిపోవడంతో నల్లబారి నాణ్యత కోల్పోయే ప్రమాదం ఉంది. ఇప్పటికే పత్తి సాగు కోసం పెట్టుబడులు పెట్టిన రైతులు దిగుబడి, గిట్టుబాటు ధరపై ఆందోళన చెందుతున్నారు. మరోవైపు కోత కోసి ఆరబెట్టిన పంటలు తడవడం, పొలాల్లో నీరు నిలవడం వంటి సమస్యలు రైతులను కలవరపెడుతున్నాయి. పెసర పంటకు కూడా వర్షాలు ప్రతికూలంగా మారుతున్నాయి. పొలాల్లో తేమ అధికమవడంతో పెసర గింజలు మొలకెత్తే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. దీంతో పంట నాణ్యత దెబ్బతిని రైతులకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది.

అన్ని పంటలకూ వర్షాలు నష్టం కలిగిస్తున్నప్పటికీ, మిర్చి పంటకు మాత్రం ఈ వర్షం కొంతవరకు మేలు చేసే అవకాశం ఉందని భావిస్తున్నారు. అయితే, పొలాల్లో నీరు నిలిచిపోతే మిర్చి మొక్కలకు తెగుళ్లు సోకే ప్రమాదం కూడా ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షపాతం, నేలలో తేమ, పంట దశను బట్టి ప్రభావం మారే అవకాశం ఉంది.

అప్పుల భారం ఒకవైపు.. ప్రకృతి వైపరీత్యాలు మరోవైపు!

ఇప్పటికే పెట్టుబడి ఖర్చులు పెరగడం, కూలీల కొరత, పంటలకు గిట్టుబాటు ధర లభించకపోవడం వంటి సమస్యలతో సతమతమవుతున్న రైతులకు అకాల వర్షాలు మరింత భారంగా మారుతున్నాయి. పంట చేతికొచ్చే సమయంలో వర్షాలు కురవడంతో ఏడాది కష్టం వృథా అవుతుందేమోనని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు ఇలాగే కొనసాగితే వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది.

వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులను వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పంట నష్టాన్ని అంచనా వేయాలని రైతులు కోరుతున్నారు. నష్టాల వివరాలను నమోదు చేసి, అర్హులైన రైతులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రకృతి వైపరీత్యాల నుంచి రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని అన్నదాతలు కోరుతున్నారు.

పంట చేతికొస్తే అప్పులు తీర్చుకోవచ్చని ఆశపడిన రైతుకు.. ఇప్పుడు పొలంలో నిలిచిన నీరే కనిపిస్తోంది. వర్షం ఎప్పుడు తగ్గుతుందో తెలియని పరిస్థితుల్లో, తమ కష్టం మిగులుతుందో లేదోనని అన్నదాతలు ఆందోళనతో ఆకాశం వైపు చూస్తున్నారు.

గుడులకు అండగా, వితంతువులకు భరోసాగా

పదవి లేకున్నా ప్రజల మనిషిగా మహ్మద్ రఫీ,



నవంబర్ 03 (సీ కే న్యూస్) చేగుంట : చేగుంట మండల్ ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రఫీ, పదవి కోసం కాదు, పేదవాడి కోసం పని చేసే అరుదైన వ్యక్తి మహ్మద్ రఫీ. ఎలాంటి పదవి లేకున్నా ప్రజలకు అండగా నిలుస్తున్న ఆయన సేవలు ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి.ఆలయాలకు అండ,దేవుడి సేవను తన సేవగా భావిస్తూ, పలు గుడిలకు తన వంతు సహాయం అందిస్తూ, ఆలయ అభివృద్ధికి, ముందుంటున్నారు. కుల, మతాలకు అతీతంగా దైవ కార్యాల్లో పాల్గొంటూ అందరి మన్ననలు పొందుతున్నారు.వితంతు మహిళలకు భరోసా.అంతేకాకుండా భర్తలు చనిపోయి, పింఛన్ రాకుండా ఇబ్బంది పడుతున్న ఒంటరి మహిళలకు సైతం రఫీ అండగా నిలుస్తున్నారు. వారికి పింఛన్ మంజూరు కోసం అధికారుల చుట్టూ తిరుగుతూ, వారికి న్యాయం జరిగే వరకు వదలని మనస్తత్వం ఆయన సొంతం. ఆ మహిళల కళ్లల్లో ఆనందం చూడటమే తనకు పెద్ద పదవి అన్నారు రఫీ.అధికారులు సైతం ఫిదా,పదవి ఉన్నవాళ్లు ఫైల్ పక్కన పెడితే, పదవి లేని రఫీ ఆ ఫైల్ ని ముందుకు కదిలిస్తాడు.

ఇలాంటి వారు సమాజానికి అవసరం అవసరం,హృదయాన్ని తాకే కొటేషన్:గుడికి దీపం వెలిగించే చేతులే, గుండెకు దీపం వెలిగిస్తాయి, ఆ చేతులే మహ్మద్ రఫీ, భర్తను కోల్పోయిన ఆ తల్లుల కన్నీళ్లలో తన తల్లిని చూసుకునే మనిషి పదవి లేని ప్రజా నాయకుడు,మతం, కులం చూడని, మానవత్వమే తన పార్టీగా భావించే మహ్మద్ రఫీ సేవలకు ప్రజల నుంచి జేజేలు వెల్లువెత్తుతున్నాయి.

విదేశాల్లో ఉద్యోగం ఇప్పిస్తానని రూ.2 లక్షలు మోసం చేసిన నిందితుడి అరెస్ట్



విదేశీ ఉద్యోగం పేరుతో నమ్మించి డబ్బులు వసూలు చేసిన నిందితుడు
నకిలీ ఆఫర్ లెటర్ (సింగపూర్ ఆఫర్ లెటర్) పంపించి మోసం
ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు
ఇచ్చోడా ఇన్స్పెక్టర్ వి ప్రవీణ్ కుమార్

సికె.న్యూస్..ఆదిలాబాద్ : విదేశాల్లో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి రూ.2 లక్షలు మోసం చేసిన నిందితుడిని ఇచ్చోడ పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఇచ్చోడ ఎస్‌హెచ్‌ఓ వి. ప్రవీణ్ కుమార్ తెలిపారు.

కేసు వివరాలు:

ఇచ్చోడ మండలం జామిడి గ్రామానికి చెందిన పిలవన్ శ్యామ్ అనే యువకుడు 2024లో హైదరాబాద్‌లో ఎయిర్ హోస్టెస్ కోచింగ్ కోసం వెళ్లిన సమయంలో అమీర్‌పేటలోని హ్యూష్ ఓవర్సీస్ కన్సల్టెన్సీ గురించి తెలుసుకున్నాడు. అక్కడ పనిచేస్తున్న గోచిపాతుల అనిల్ కుమార్ అనే వ్యక్తి విదేశాల్లో ఉద్యోగ వీసా ఇప్పిస్తానని, అందుకు రూ.2 లక్షలు అవసరమని చెప్పడంతో బాధితుడు నమ్మి 2026 ఏప్రిల్ 18 నుండి జూన్ 11 వరకు విడతల వారీగా ఫోన్‌పే ద్వారా మొత్తం రూ.2 లక్షలు చెల్లించాడు. అనంతరం నిందితుడు బాధితుడికి వాట్సాప్ ద్వారా ఆఫర్ లెటర్, సింగపూర్ రావడానికి ఆఫర్ కార్డు పంపించాడు. అయితే వాటి నిజానిజాలపై అనుమానం వచ్చిన బాధితుడు సింగపూర్ ప్రభుత్వ వెబ్‌సైట్‌లో పరిశీలించగా ఎలాంటి వివరాలు లభించలేదు. నిందితుడిని సంప్రదించగా సరైన సమాధానం ఇవ్వకుండా ఫోన్‌లకు స్పందించడం మానివేయడంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 465/2026, సెక్షన్ 318(4) బీఎన్ఎస్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అరెస్టు చేసిన నిందితుడి వివరాలు:

గోచిపాతుల అనిల్ కుమార్ (28), ం/శీ శ్రీను, స్వస్థలం ప్రకాశం జిల్లా పండలపాడు మండలం కందుకూరు గ్రామం, ప్రస్తుతం హైదరాబాద్.ఈ సందర్భంగా ప్రజలు విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పే కన్సల్టెన్సీలు, వ్యక్తులను నమ్మి ముందస్తుగా డబ్బులు చెల్లించే విషయంలో అప్రమత్తంగా ఉండాలని, వారి వివరాలు మరియు పత్రాల నిజానిజాలను పరిశీలించిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని ఇచ్చోడ ఎస్‌హెచ్‌ఓ వి. ప్రవీణ్ కుమార్ సూచించారు.

ఎల్ నినో అవగాహన ర్యాలీ

శ్రీ సరస్వతి శిశు మందిర్, బజార్ హత్నూర్



సికె.న్యూస్. బజార్హత్నూర్ శ్రీ సరస్వతి శిశు మందిర్, బజార్ హత్నూర్ విద్యార్థులు ఎల్ నినో ప్రభావాలపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి నిర్వహించిన ఎల్ నినో అవగాహన ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఎల్ నినో అనేది సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతల్లో మార్పుల వల్ల ఏర్పడే సహజ వాతావరణ దృగ్విషయం. దీని ప్రభావం ప్రపంచవ్యాప్తంగా వాతావరణ పరిస్థితులపై ఉంటుంది. ముఖ్యంగా వర్షపాతంలో అసమానతలు, ఉష్ణోగ్రతల పెరుగుదల, కరువు పరిస్థితులు మరియు వ్యవసాయ కార్యకలాపాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

ఈ ర్యాలీ ద్వారా విద్యార్థులు వాతావరణ మార్పులు, నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ మరియు సహజ వనరులను పొదుపుగా వినియోగించుకోవడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:
- సర్పంచ్ శ్రీ సాయన్న
- ఉప సర్పంచ్ శ్రీమతి శారద రాజన్న
- సింగిల్ విండో డైరెక్టర్ శ్రీ చట్ల వినీల్
- పంచాయతీ కార్యదర్శి శ్రీ శ్రీకాంత్
- పాఠశాల ప్రధానాచార్యులు శ్రీ వొర్ని వెంకట రమ

నీటిని పొదుపు చేద్దాం -- ప్రకృతిని కాపాడుదాం -- మంచి భవిష్యత్తును నిర్మిద్దాం!

ఆర్టీసీ బస్సు - డీసీఎం వ్యాన్ ఢీకొని ఆరుగురికి గాయాలు

సి కే న్యూస్. తల్లాడ తల్లాడ దేవరపల్లి జాతీయ ప్రధాన రహదారిపై ఆర్టీసీ బస్సు డీసీఎం వ్యాన్ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఆరుగురికి గాయాలయ్యాయి. సత్తుపల్లి డిపో కి చెందిన ఆర్టీసీ బస్సు ప్రయాణికులతో సత్తుపల్లి నుంచి ఖమ్మం వెళుతుండగా, హైదరాబాద్ నుంచి తిరువూరుకు పచ్చల సీసాలతో వెళుతున్న డీసీఎం వ్యాన్ రెండు ఓవర్టేక్ చేసే క్రమంలో ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న ఆరుగురు గాయపడ్డారు. వీరిని చికిత్స కోసం కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం గురించి తెలుసుకున్న తల్లాడ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలను సేకరిస్తున్నారు.



ఆశా వర్కర్స్ సమస్యలు పరిష్కరించకపోతే నిరవధిక సమ్మె చేస్తాం మద్దాల ప్రభాకరరావు



సీఐటీయూ జిల్లా నాయకులు

మధిర నవంబర్ 03 (సికె న్యూస్)ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని రూ.18వేలు ఫిక్స్ వేతనం,పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించి. ఇతర సమస్యలు పరిష్కరించాలని లేని ఎడల 2026 డిసెంబర్ 15 నుండి నిరవధిక సమ్మెలోకి వెళ్తున్నామని సీఐటీయూ కార్మిక సంఘం జిల్లా నాయకులు మద్దాల ప్రభాకర్ తెలియజేస్తూ సమ్మె నోటీస్ బనిగండ్లపాడు పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రశాంత్ కి సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా మద్దాల ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో అశా వర్కర్స్ 28 వేల మంది గత 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారని వీరంతా బడుగు బలహీన వర్గాలకు చెందిన మహిళలు ప్రజలకు ఆశాలు సేవలందిస్తున్నారు. గర్భిణీలు ఆసుపత్రిలో డెలివరీ అయ్యే విధంగా చూస్తూ తల్లి, బిడ్డ ప్రాణాలను కాపాడటంలో కీలకపాత్ర పోషిస్తూ దీంతోపాటు సీజనల్వ్యాధులు,అంటువ్యాధులు దీర్ఘకాలిక వ్యాధులను అరికడుతున్నారన్నారు.సబ్ సెంటర్ డ్యూటీలు, ఏఎన్సీ, పిఎన్సి, టార్గెట్స్, ఎన్సిడీ ఆన్లైన్ సర్వే, స్పూటమ్ డబ్బాలను మోయడం, ఎగ్జామ్ డ్యూటీలు, డ్రై డే, డ్రైడే బెడ్రన్, పల్స్ పోలియో తదితర అనేక పనులు ఉదయం నుండి రాత్రి వరకు చేస్తున్నారన్నరు .ఇంత శ్రమ చేస్తున్న ఆశాలకు వేటికీ రాష్ట్రంలో ఫిక్స్ డ్ వేతనం అమలు చేయటం సిగ్గుచేటని. కేవలం రూ. 9,900/-లు మాత్రమే పారితోషికాలు చెల్లించి శ్రమదోపిడి చేస్తున్నారని విమర్శించారు. పని భారం పెరిగి వచ్చే పారితోషికాలు సరిపోక ఆశాలు అనేకఆర్థికఇబ్బందులకు గురవుతున్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఆశాలు సమస్యల పరిష్కారం కోసం 2023 సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ వరకు రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులు నిరవధిక సమ్మె చేశారు. సమ్మె సందర్భంగా అక్టోబర్ 9న హైదరాబాద్ కోరి కమీషనర్ ఆఫీస్ ముందు జరిగిన ధర్నా సందర్భంగా గత ప్రభుత్వం ఆనాటి ఉన్నతాధికారులు నాయకులతో చర్చలు జరిపారు. అశాల సమస్యల పరిష్కారం కోసం ఐఏఎస్ తో కూడిన కమిటీని వేస్తామని, ఈ కమిటీ అశాల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. అసంతరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఆశాలకు వేతనాలు పెంచుతాదుని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీనిచ్చారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ నాయకులు అశాలు చేస్తున్న పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొని మేము అధికారంలోకి వస్తే ఆశలు అడుగుతున్న డిమాండ్స్ అన్నింటినీ పరిష్కారం చేస్తామని హామీనిచ్చారన్నారు ఆశాలకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రాష్ట్రంలో ఆశాలు అనేక పోరాటాలు చేశారు. హైదరాబాద్ కోరి కమీషనర్ ఆఫీస్ వద్ద చేసిన పోరాటాల సందర్భంగా 2024 ఫిబ్రవరి 9 జూలై 30న డిసెంబర్ 10న రాష్ట్ర ఉన్నతాధికారులు ఆశాలకు చూ.50 లక్షల ఇన్సూరెన్స్, రూ.50,000/- మట్టి ఖర్చులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సెలవులు, టార్గెట్స్, స్పూటన్ డబ్బాలు మోయడం రద్దు, ప్రమోషన్స్ సౌకర్యం కల్పిస్తామని, రూ.18వేలు ఫిక్స్ వేతనం కోసం ఫైల్ ప్రాసెస్లో ఉందని చెప్పారు. కానీ, ఇప్పటివరకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయలేదని,అందుకని పారిశ్రామిక వివాదాల చట్టం-1947లోని సెక్షన్- 22, సబ్ సెక్షన్ (1)ని అనుసరించి ఈ సమ్మె నోటీస్ ఇస్తున్నామని డిసెంబర్ 15 లోపు పరిష్కరించకపోతే నిరవధిక సమ్మె చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నండ్రు సుధా రాణి, ధనలక్ష్మి,వేల్పుల రాణి,జగన్నాధం.సుజాత,కోట.రోజా,రాధ,విజయలక్ష్మి,రమణ, మలకారపు.పుల్లమ్మ,నాగమణి తదితర ఆశాలు వర్కర్స్ పాల్గొన్నారు.

నకిలీ నంబర్ ప్లేట్‌తో వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తి

- హోండా యాక్టివా స్వాధీనం.. నిందితుడిపై కేసు నమోదు,అరెస్ట్
- 2 టౌన్ ఇన్స్పెక్టర్ కె. నాగరాజు

సికె.న్యూస్. ప్రతినిధి.ఆదిలాబాద్ :ఆదిలాబాద్ పట్టణంలోని చిల్కూరి లక్ష్మీనగర్ రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద నవంబర్ 2వ తేదీ రాత్రి వాహన తనిఖీలు నిర్వహిస్తున్న రెండవ పట్టణ పోలీసులకు నకిలీ నంబర్ ప్లేట్‌తో వస్తున్న హోండా యాక్టివా పట్టుబడింది. మా 01 జు= 4975 నంబర్‌ను తనిఖీ చేయగా, వాహనం ఛాసిస్ నంబర్‌తో సరిపోలకపోవడంతో నకిలీ నంబర్ ప్లేట్‌గా గుర్తించారు.ఈ ఘటనలో రాథోడ్ సాయినాథ్ (29), సుంకిడి గ్రామం, సిరికొండ మండలం, ప్రస్తుతం ఆదిలాబాద్ నివాసిని అదుపులోకి తీసుకొని, హోండా యాక్టివా వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై క్రైమ్ నంబర్ 748/2026, సెక్షన్లు 318(4), 340(2) బీఎన్ఎస్ కింద కేసు నమోదు చేసి, నిందితున్ని ఈరోజు అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా చట్టబద్ధమైన రిజిస్ట్రేషన్ నంబర్లతోనే వాహనాలు నడపాలని, నకిలీ నంబర్ ప్లేట్లు ఉపయోగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని రెండవ పట్టణ సీఐ కె. నాగరాజు తెలిపారు.



సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

- రాజులతాండ గ్రామంలో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం
- తాండ నుంచి పొచ్చర వరకు రోడ్డు సౌకర్యం కల్పిస్తున్నాం



సికె.న్యూస్. నేరడిగొండ:నెరడిగొండ మండలంలోని బుద్దికొండ గ్రామ పంచాయతీ పరిధిలో గల రాజులతాండ గ్రామంలో మంగళవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో రూ. 28 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. రాజులతాండ చిన్న గ్రామమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తానని గ్రామస్తులకు భరోసా కల్పించారు. రాజులతాండ నుంచి పొచ్చర వరకు బీటీ రోడ్డు నిరికించబోతున్నానని తెలిపారు. గ్రామస్తులు అందరూ కలసిమెలసి ఉండలాని సూచించారు. కార్యక్రమంలో మండల నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు ఉన్నారు.

ఇళ్ళ స్థలాల సాధనకై జేఎన్జే సొసైటీ సభ్యుల ధర్నా

- పేట్ బషీరాబాద్, నిజాంపేట్ స్థలాలే ఇవ్వాలని డిమాండ్
- జర్నలిస్టుల ఇళ్ళస్థలాల పై జాప్యం తగదు
- ప్రత్యేక జీవో ద్వారా స్థలాలు కేటాయించాలి
- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్



హైదరాబాద్, నవంబర్ 03: ఇళ్ళస్థలాల కోసం పద్దెనిమిదేళ్ళుగా ఎదురు చూస్తున్న జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ సభ్యులు తమకు ఇకనైనా ప్రభుత్వం ఇళ్ళస్థలాలిచ్చి న్యాయం చేయాలని కోరుతూ మంగళవారం ఇందిరాపార్కు వద్ద ధర్నా చేశారు. జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ(టీమ్ జేఎన్ జే) ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో సొసైటీ సభ్యులతో పాటు పలువురు జర్నలిస్టు సంఘాల నాయకులు, సీనియర్ పాత్రికేయులు పాల్గొన్నారు. ఈ ధర్నాలో పలువురు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నాయకులు పాల్గొని సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం జాప్యం చేయడం సరైంది కాదని అన్నారు. 18 ఏళ్ళ క్రితం జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీకి పేట్ బషీరాబాద్, నిజాంపేట్ లలో కేటాయించి స్థలాలను ఆ సొసైటీ సభ్యులకు ఇవ్వకుండా ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం అన్యాయమని ధ్వజమెత్తారు.జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంపై ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ స్థలాలు కేటాయించేలా ప్రత్యేక జీవో జారీ చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తున్నా, జర్నలిస్టులకిచ్చిన ఇళ్ల స్థలాల హామీని అమలు చేయకపోవడం బాధాకరమని అన్నారు. 18 ఏళ్ల క్రితం ప్రభుత్వానికి కోట్లాది రూపాయలు చెల్లించి ఇళ్ల స్థలాల కోసం ఇంతకాలం ఎదురుచూస్తున్న జేఎన్జే హౌసింగ్ సొసైటీ సభ్యులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో నిజాం పేటలో సర్వే నంబర్ 332లో 32 ఎకరాలు, పేట్ బషీరాబాద్ సర్వే నెంబర్ 25/2 లో 38 ఎకరాల భూమి కేటాయించారని, ఈ భూమిని ఇప్పుడు ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం జర్నలిస్టుల ఆశలపై నీళ్లు చల్లడమేనని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చిందని, అంతేకాకుండా అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పలుమార్లు హామీలిచ్చారని వారు గుర్తుచేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు (జీవో) జారీ చేసి జేఎన్ జే సొసైటీ సభ్యులకు, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. సొసైటీ సభ్యులు రమణారావు అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో పాల్గొన్న సభ్యులు తమకు పేట్ బషీరాబాద్, నిజాంపేట స్థలాలనే ఇవ్వాలని కోరుతూ తీర్మానం చేశారు.సీనియర్ పాత్రికేయులు ఎంవీఆర్ శాస్త్రి, జూబ్లీహిల్స్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు గోపరాజు, టీఆర్ ఎస్ మీడియా విభాగం అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, జేఎన్ జే సొసైటీ నాయకులు అశోక్ రెడ్డి, శ్రీనివాసరావు, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్, టీడబ్ల్యూజేఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుంచం శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్, కో-కన్వీనర్లు ఎం. రవికుమార్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

గుడులకు అండగా, వితంతువులకు భరోసాగా

పదవి లేకున్నా ప్రజల మనిషిగా మహ్మద్ రఫీ,



నవంబర్ 03 (సీ కే న్యూస్) చేగుంట :చేగుంట మండల్ ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రఫీ, పదవి కోసం కాదు, పేదవాడి కోసం పని చేసే అరుదైన వ్యక్తి మహ్మద్ రఫీ. ఎలాంటి పదవి లేకున్నా ప్రజలకు అండగా నిలుస్తున్న ఆయన సేవలు ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. ఆలయాలకు అండ,దేవుడి సేవను తన సేవగా భావిస్తూ, పలు గుడిలకు తన వంతు సహాయం అందిస్తూ, ఆలయ అభివృద్ధికి, ముందుంటున్నారు. కుల, మతాలకు అతీతంగా దైవ కార్యాల్లో పాల్గొంటూ అందరి మన్ననలు పొందుతున్నారు.

వితంతు మహిళలకు భరోసా.

అంతేకాకుండా భర్తలు చనిపోయి, పింఛన్ రాకుండా ఇబ్బంది పడుతున్న ఒంటరి మహిళలకు సైతం రఫీ అండగా నిలుస్తున్నారు. వారికి పింఛన్ మంజూరు కోసం అధికారుల చుట్టూ తిరుగుతూ, వారికి న్యాయం జరిగే వరకు వదలని మనస్తత్వం ఆయన సొంతం. ఆ మహిళల కళ్లల్లో ఆనందం చూడటమే తనకు పెద్ద పదవి అన్నారు రఫీ.


అధికారులు సైతం ఫిదా,

పదవి ఉన్నవాళ్లు ఫైల్ పక్కన పెడితే, పదవి లేని రఫీ ఆ ఫైల్ ని ముందుకు కదిలిస్తాడు. ఇలాంటి వారు సమాజానికి అవసరం అవసరం,

హృదయాన్ని తాకే కొటేషన్:

గుడికి దీపం వెలిగించే చేతులే, గుండెకు దీపం వెలిగిస్తాయి, ఆ చేతులే మహ్మద్ రఫీ, భర్తను కోల్పోయిన ఆ తల్లుల కన్నీళ్లలో తన తల్లిని చూసుకునే మనిషి పదవి లేని ప్రజా నాయకుడు,మతం, కులం చూడని, మానవత్వమే తన పార్టీగా భావించే మహ్మద్ రఫీ సేవలకు ప్రజల నుంచి జేజేలు వెల్లువెత్తుతున్నాయి.

జాలమూడిలో దళిత కార్మికుడికి వేధింపుల పర్వం



జీతం కావాలంటే రాజీనామా చేయాలంటూ సర్పంచ్

సర్పంచ్ భర్త బెదిరింపులు - బాధితుడి ఆవేదన

కార్మికుడి జీతం చెక్కుపై సంతకం పెట్టని సర్పంచ్

జీతం ఇస్తాం కానీ ఉద్యోగం వదిలి వెళ్లిపో అంటూ ఒత్తిడి - తెర వెనుక భర్త ఆగడాలు

మధిర నవంబర్ 03(సికె న్యూస్)మధిర మండలం జాలమూడి గ్రామపంచాయతీలో దారుణం వెలుగు చూసింది. గ్రామపంచాయతీలో పనిచేస్తున్న దళిత బహుళ ప్రయోజన కార్మికుడిని సర్పంచ్ తో పాటు సర్పంచ్ భర్త కూడా కులం పేరుతో దూషిస్తూ, జీతం కోసం వేధిస్తున్నారనే ఆరోపణలు తీవ్ర కలకలం రేపుతున్నాయి.

అసలేం జరుగుతోంది?

జాలమూడి గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న బహుళ ప్రయోజన కార్మికుడు ప్రతిరోజూ పారిశుధ్య పనులతో పాటు పంచాయతీ అప్పగించిన పనులన్నీ చేస్తున్నారు. అయినా గత 11 నెలలుగా అతనికి జీతం అందడం లేదు.జీతం చెక్కుపై సర్పంచ్ సంతకం చేయడం లేదని, అసలు పంచాయతీ వ్యవహారాలన్నీ సర్పంచ్ భర్తే చూస్తున్నారని, ఆయనే ఇష్టారాజ్యంగావ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

చెక్కుపై సంతకం చేయమని అడిగితే సర్పంచ్ గారు, ఆమె భర్త కలిసి 'నువ్వు దళితుడివి, నీ ఇష్టం వచ్చింది చేసుకో' అంటూ కులం పేరుతో దూషిస్తున్నారు. నీ జీతం నీకు ఇస్తాం కానీ నువ్వు ఉద్యోగానికి రాజీనామా చేసి వెళ్లిపో అంటూ ఇద్దరూ కలిసి బెదిరింపులకు పాల్పడుతున్నారు. సర్పంచ్ భర్త పంచాయతీకి వచ్చి నన్ను బెదిరిస్తున్నారు" అని బాధిత కార్మికుడు ఆవేదన వ్యక్తం చేశారు.

సర్పంచ్ భర్త పెత్తనం ఏమిటి?

ఎన్నికల్లో గెలిచింది భార్య అయితే, పాలన సాగిస్తున్నది భర్త అనే విమర్శలు జాలమూడిలో బలంగా వినిపిస్తున్నాయి. పంచాయతీ చెక్కుల నుంచి, పనుల కేటాయింపు వరకు అన్నీ సర్పంచ్ భర్తే నిర్ణయిస్తున్నారని, ప్రశ్నించే వారిని బెదిరిస్తున్నారని వార్డు సభ్యులు కూడా చెబుతున్నారు.

అధికారులు స్పందించాలి:

ప్రభుత్వ నిబంధనల ప్రకారం సర్పంచ్ భర్తకు పంచాయతీ వ్యవహారాల్లో జోక్యం చేసుకునే అధికారం లేదు. అయినా భర్త అక్రమంగా జోక్యం చేసుకుంటూ దళిత కార్మికుడిని వేధించడం పట్ల దళిత సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

ఈ విషయంపై జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి వెంటనే స్పందించి, సర్పంచ్ తో పాటు అక్రమంగా పెత్తనం చెలాయిస్తున్న సర్పంచ్ భర్తపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, బాధిత కార్మికుడికి న్యాయం చేయాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఆరోగ్యం, విద్య, భద్రతపై ఆదివాసీ గ్రామాల్లో పోలీసుల అవగాహన

- చెరువుగూడ గ్రామంలో పోలీసు మీకోసం కార్యక్రమం
- 6 గ్రామాల ప్రజలకు 6 విభాగాల వైద్య నిపుణులతో ఉచిత వైద్య శిబిరం
- మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలి.. ఆరోగ్య సమస్యలకు వైద్యులను సంప్రదించాలి
- గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.
- చదువు ఒక్కటే భవిష్యత్తును మార్చే ఆయుధం -- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్



సికె.న్యూస్..ఆదిలాబాద్ :ఆదివాసీ గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించడంతో పాటు, ప్రజల్లో అవగాహన పెంపొందించి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలనే లక్ష్యంతో చెరువుగూడ గ్రామంలో పోలీసు మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 6 గ్రామాల ప్రజలకు 6 విభాగాలకు చెందిన వైద్య నిపుణులతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సుమారు 300 మంది గ్రామ ప్రజలు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ మాట్లాడుతూ.. మూఢనమ్మకాలు, బాబాలను నమ్మకుండా ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు సమీపంలోని ప్రభుత్వ లేదా ప్రైవేటు వైద్యులను సంప్రదించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయి సాగు చేయడం వల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హత కోల్పోయే అవకాశం ఉందని తెలిపారు. యువత చెడు మార్గాలకు దూరంగా ఉంటూ గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, సంఘ విద్రోహ శక్తులకు దూరంగా ఉన్నప్పుడే గ్రామాల్లో ప్రశాంతత, అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. బాలబాలికలకు సమాన విద్యా అవకాశాలు కల్పించి ఉన్నత భవిష్యత్తుకు బాటలు వేయాలని, చదువు ఒక్కటే జీవితాన్ని మార్చగల శక్తివంతమైన ఆయుధమని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించి తమ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. మహిళలు, విద్యార్థినులు ఎలాంటి సమస్యలు ఎదురైనా పోలీసు అక్క లేదా డయల్ 112 ద్వారా పోలీసులను సంప్రదించాలని, సమస్యలను నిర్భయంగా తెలియజేయాలని సూచించారు. తల్లిదండ్రులు బాల్యవివాహాలకు దూరంగా ఉండాలని, బాల్యవివాహాల సమాచారం తెలిసిన విద్యార్థినులు పోలీసులకు నిర్భయంగా సమాచారం అందించాలని తెలిపారు. యువత ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని, రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, విద్యార్థులు తమ తల్లిదండ్రులు హెల్మెట్ ధరించేలా ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆరు విభాగాలకు చెందిన వైద్య నిపుణులచే ఉచిత వైద్య సేవలు అందించారు. కంటి సమస్యలు ఉన్నవారికి ఆదిలాబాద్‌లో ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు నిర్వహించి, అనంతరం తమ వాహనాల్లో గ్రామానికి తిరిగి చేరవేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులు, గ్రామ ప్రజలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పీ రిత్విక్ సాయి కొట్టే ఐపీఎస్, ఉట్నూర్ సీఐ ఎం. ప్రసాద్, ఎస్ఐ జి. విజయ్, ఆదిలాబాద్ నుండి వచ్చిన వైద్యులు డాక్టర్ సందీప్ ఐత్వార్, డాక్టర్ టి. వెంకటేష్, డాక్టర్ ఇందూజ, డాక్టర్ శ్వేత, డాక్టర్ సౌమ్య, డాక్టర్ సాగ్నిక్, గ్రామ పెద్దలు, గ్రామ సర్పంచ్ భగవంతరావు, పోలీసు సిబ్బంది, గ్రామ ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న మహిళకు అండగా వసుధ ఫౌండేషన్



సి కె న్యూస్ భద్రాచలం ప్రతినిధి, నవంబర్ 03,కిడ్నీ సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతూ, వైద్య చికిత్స ఖర్చులు భరించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న భద్రాచలానికి చెందిన అర్జునపూడి నవతకు వసుధ ఫౌండేషన్ ఆర్థిక చేయూత అందించింది.వైద్య చికిత్స నిమిత్తం వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజు తరఫున రూ.10,000 ఆర్థిక సహాయాన్ని ఉమ్మడి జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాస్ రాజు బాధితురాలికి అందజేశారు.ఈ సందర్భంగా యువ నాయకుడు కుంజా సంతోష్ మాట్లాడుతూ, భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలోని నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ విద్య, వైద్య రంగాల్లో వసుధ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఆపదలో ఉన్నవారికి ఆర్థిక సహాయం అందించి, బాధిత కుటుంబాలకు మనోధైర్యం కల్పించడం గొప్ప మానవత్వానికి నిదర్శనమని కొనియాడారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెందరికో స్ఫూర్తిగా నిలవాలని, ఫౌండేషన్ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అర్జునపూడి సక్కుబాయి, హరిబాబు, రాజేష్, భూక్యా సాయి కౌశిక్, సవలం వంశీ తదితరులు పాల్గొన్నారు.

మెదక్ అడిషనల్ ఎస్పీ విక్రాంత్, అకస్మికంగా తనిఖీ,

- పెండింగ్లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించాలి,
- అడిషనల్ ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,
- ఎస్పీకి వందనం నిర్వహించిన, చేగుంట పోలీసు బృందం,



నవంబర్ 03 (సీ కే న్యూస్) చేగుంట :చేగుంట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను మెదక్ అడిషనల్ ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, చేగుంట పోలీస్ స్టేషన్లో ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు, వారు మాట్లాడుతూ విచారణలో గల ఉన్న కేసులు మరియు పోలీస్ స్టేషన్ రికార్డులు పరిశీలించి, ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు కాకుండా చూడాలని అలానే పెండింగ్లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకొని, త్వరగా పరిష్కరించాలని వారు తెలిపారు, అలానే మెదక్ చేగుంట రైల్వే బిర్జు పనులను పరిశీలించి, ప్రత్యానయ సర్వీస్ రోడ్డులో వెళుతున్న ప్రణాళికలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని వారు కోరారు, వారితోపాటు తూప్రాన్ సీఐ వెంకట్ రాజా గౌడ్,ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు,

తల్లిని కోల్పోయిన పసికందులకు 'కందాళ' ఆపన్నహస్తం!

- కవలల పోషణకు రూ.20 వేల ఆర్థిక సాయం.. 'కథనం' వార్తకు స్పందించిన మాజీ ఎమ్మెల్యే
- కష్టాల్లో ఉన్న కుటుంబానికి అండగా నిలిచిన కందాళ ఉపేందర్ రెడ్డి



సి కె న్యూస్ ప్రతినిది తిరుమలాయపాలెం,తల్లి ఒడికి దూరమైన ఆ పసికందులకు ఇప్పుడు తండ్రే అమ్మానాన్న. పుట్టిన ఎనిమిది రోజులకే తల్లిని కోల్పోయిన ఆడ కవలల ఆలనాపాలనా చూసుకోవడం, కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్న తండ్రికి తీరని భారంగా మారింది. కన్నీటితో సాగుతున్న ఆ కుటుంబం కష్టాలను 'కథనం' పత్రిక వెలుగులోకి తీసుకురావడంతో మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి స్పందించారు. ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచి రూ. 20 వేల ఆర్థిక సాయం అందించారు. తిరుమలాయపాలెం మండలం రఘునాథపాలెం గ్రామానికి చెందిన కొండ్రు ప్రసాద్ భార్య భవాని మొదటి కాన్పులో ఆడ కవలలకు జన్మనిచ్చి, ఎనిమిది రోజులకే మృతి చెందింది. అప్పుడే కళ్లు తెరిచిన చిన్నారులకు తల్లి ప్రేమ దూరమైంది. మరోవైపు కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించే ప్రసాద్‌కు ఇద్దరు పసిపిల్లల పోషణ భారంగా మారింది. తల్లి లేని బిడ్డలకు అన్నీ తానై చూసుకుంటూ ఆయన పడుతున్న కష్టాలు ఆ కుటుంబాన్ని ఆవేదనలోకి నెట్టాయి. ఈ దయనీయ పరిస్థితిని మండల నాయకుల ద్వారా బీఆర్ఎస్ పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి దృష్టికి వెళ్లింది. పసిపిల్లల పరిస్థితి తెలుసుకున్న ఆయన వెంటనే స్పందించి, తక్షణ సాయంగా రూ. 20 వేల ఆర్థిక సహాయం ప్రకటించారు. ఆయన ఆదేశాల మేరకు మంగళవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బ్యాంకు చైర్మన్ చావా వేణు, మండల అధ్యక్షుడు భాష బోయిన వీరన్న, ఉపాధ్యక్షుడు, సుద్దవాగు తండా సర్పంచ్ ఆర్మీ రవి తదితరులు ప్రసాద్ ఇంటికి వెళ్లి ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఆ కుటుంబానికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. త్వరలోనే స్వయంగా వారి ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులను పరామర్శిస్తానని తెలిపారు.

కన్నీటి కథకు 'కథనం' అక్షర రూపం.. ఆపన్న కుటుంబానికి కందాళ ఆపన్నహస్తం

ఆర్థిక సాయం అందించి భరోసా కల్పించిన కందాళ ఉపేందర్ రెడ్డికి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచిన ఈ సహాయం గ్రామంలో పలువురి ప్రశంసలు అందుకుంది. ఈ కార్యక్రమంలో గ్రామ సభ్యులు గౌని మల్లయ్య, పేర్ల ఉపేందర్, సురేష్ రావు, ఎరబోయిన వెంకటేశ్వర్లు, నిమ్మల సురేష్, కోండ్రు రామదాసు, కోండ్రు ఉపేందర్, తక్కెనపెల్లి నరేందర్ రావు, చెన్నబోయిన సంపత్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలకు చెక్కు పెట్టడం గా భావించిన కొత్తూరు పోలీసుల ప్రాధ్యానత



- రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు
- షాద్‌నగర్ డివిజన్ పరిధిలో ప్రమాదకర ప్రాంతాల (బ్లాక్ స్పాట్స్) పరిశీలన
- రోడ్డు ప్రమాద రహిత రంగారెడ్డి జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం: కొత్తూరు సీఐ నాగార్జున రెడ్డి

షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి నవంబర్ 03 :రంగారెడ్డి జిల్లాలో షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలలో రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించి, విలువైన ప్రాణాలను కాపాడే లక్ష్యంతో పోలీస్, రవాణా, జాతీయ రహదారులు మరియు రోడ్లు భవనాల శాఖల అధికారులు సమన్వయంతో,ప్రత్యేక,చర్యలుచేపడుతున్నారు.సుప్రీంకోర్ట ఆదేశాలు, మార్గదర్శకాల మేరకు సేవ్ లైఫ్ ఫౌండేషన్ అందించిన గణాంకాలు, కోఆర్డినేట్ల ఆధారంగా దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి క్షేత్రస్థాయిలో పరిశీలనలు నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా అత్యధిక రోడ్డు ప్రమాదాలు నమోదవుతున్న 100 జిల్లాలను గుర్తించగా, తెలంగాణ రాష్ట్రం నుంచి ఏడు జిల్లాలు ఈ జాబితాలో ఉన్నాయని, అందులో రంగారెడ్డి జిల్లా కూడా ఒకటని అధికారులు తెలిపారు.ఈ నేపథ్యంలో కొత్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తించిన నాలుగు ప్రమాదకర,ప్రాంతాలైన:

కొత్తూరు వై జంక్షన్. నాట్కో జంక్షన్,తిమ్మాపూర్ ఎక్స్ రోడ్

చేగూర్ టీ జంక్షన్, లను కొత్తూరు సీఐ బి. నాగార్జున రెడ్డి, ఎస్ఐ సి. సత్యశీల రెడ్డి సంబంధిత శాఖల అధికారులతో కలిసి,క్షేత్రస్థాయిలోపరిశీలించారు.ఈ సందర్భంగా కొత్తూరు సీఐ బి. నాగార్జున రెడ్డి మాట్లాడుతూ, ఉన్నతాధికారుల ఆదేశాలు మరియు సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించి, ప్రమాదాలకు ప్రధాన కారణాలను విశ్లేషిస్తున్నట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో రోడ్ల పరిస్థితి, ట్రాఫిక్ నిర్వహణ, రహదారి భద్రతకు సంబంధించిన లోపాలను పరిశీలించి, తక్షణమే అవసరమైన చిన్నపాటి మరమ్మతులు, సరిదిద్దే చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

కేవలం తాత్కాలిక చర్యలకే పరిమితం కాకుండా, రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించి జీరో ప్రమాదాల లక్ష్యాన్ని సాధించేందుకు స్వల్పకాలిక మరియు దీర్ఘకాలిక కార్యాచరణ ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు తెలిపారు. అవసరమైన భద్రతా చర్యలు చేపట్టిన అనంతరం సంబంధిత యాక్షన్ టేకెన్ రిపోర్టును ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు వెల్లడించారు.ఆర్టీఏ, నేషనల్ హైవే అథారిటీ, ఆర్ అండ్ బీ శాఖలు, లా అండ్ ఆర్డర్ పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రజల్లో రహదారి భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు, ప్రమాదాల నివారణలో ప్రజలను భాగస్వాములను చేస్తామని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణ కేవలం ప్రభుత్వ శాఖల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సీఐ నాగార్జున రెడ్డి విజ్ఞప్తి చేశారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, అతివేగాన్ని నియంత్రించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించేవారు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలని సూచించారు. రోడ్డు భద్రతకు సంబంధించి పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొత్తూరు సీఐ బి. నాగార్జున రెడ్డి, జిల్లా రవాణా కార్యాలయ ఇన్‌చార్జి వాసుదేవరావు, సహాయ మోటార్ వాహన తనిఖీ అధికారి బి. స్వాతి, కొత్తూరు ట్రాఫిక్ సీఐ ఉపేందర్, కొత్తూరు ఎస్ఐ సి. సత్యశీల రెడ్డి, ఆర్ అండ్ బీ అధికారి రాజశేఖర్, నేషనల్ హైవే అథారిటీ అధికారులు మరియు ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

ఆదర్శ కమ్యూనిస్టు గ్రామ నాయకులు కళ్యాణపు గోవిందరావుకి ఘన నివాళి



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని: మండలం బస్వాపురం గ్రామంలో సిపిఐ సీనియర్ నాయకులు గ్రామ శాఖ సహాయ కార్యదర్శి కామ్రేడ్ కళ్యాణపు గోవిందరావు గారు అనారోగ్యంతోటి ఈ రోజు ఉదయం మృతి చెందినారు ఆయన పార్థివదేహాన్ని సందర్శించి పూలు వేసి నివాళులర్పించిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యర్ర బాబు సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు జిల్లా సమితి సభ్యులు రాసాల మోహన్ రావు వరద నరసింహారావు మండల సహాయ కార్యదర్శి మార్గం శ్రీనివాసరావు గ్రామ సర్పంచ్ ఆవుల నరసింహారావు గ్రామ ఉపసర్పంచ్ చంద్రకాని నరసింహారావు సీనియర్ నాయకులు బుర్ర అంజయ్య వెంకట్ నారాయణ గ్రామ పెద్దలు పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు

నరసింహపురం గ్రామంలో ఎం ఎస్ ఎఫ్ నూతన కమిటీ ఎన్నిక..



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని నరసింహపురంగ్రామ నాయకులు గొల్లమందల చిన్న బాబు, అధ్యక్షతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో చింతకాని మండల అధ్యక్షులు నారపోగు నాగేంద్రబాబు, జిల్లా నాయకులు పగిడిపల్లి రవీంద్ర ,చిర్రా ఉపేందర్, మాదిగ, మాట్లాడుతూ...భవిష్యత్తులో అన్ని రాజకీయ విద్యార్థి సంఘాలకు దీటుగా ఎమ్మెస్ ఎఫ్ ఎదగాలని మంద కృష్ణ మాదిగ ఆశయాలే మన జీవిత ఆశయాలుగా పనిచేయాలని కోరారు

ఎమ్మెస్ ఎఫ్ గ్రామ అధ్యక్షుడిగా ఉప్పిల్లి గోపీచంద్,అధికార ప్రతినిధి ఉప్పెల్లి సాత్విక్, ప్రధాన కార్యదర్శి నగరికంటి సిద్దు, ఉపాధ్యక్షులు ఉపెల్లి జస్వంత్, ప్రచార కార్యదర్శి లంజపల్లి. చంటి, ఎన్నుకోవడం జరిగింది.

కమిటీ సభ్యులుగా, లంజపల్లి కళ్యాణ్, ఉప్పెల్లి సామెల్, ఉప్పిల్లి నవ్య, పుట్ట వెంకట్, లంజపల్లి రవితేజ, ఉప్పెల్లి నాగేశ్వరరావు, లంజపల్లి వేణు, కర్రీ చరణ్ బాబు,, తదితర విద్యార్థులను ఎన్నుకోవడం జరిగింది .

రోడ్డు ప్రమాదాలకు చెక్కు పెట్టడం గా భావించిన కొత్తూరు పోలీసుల ప్రాధ్యానత

- రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు
- షాద్‌నగర్ డివిజన్ పరిధిలో ప్రమాదకర ప్రాంతాల (బ్లాక్ స్పాట్స్) పరిశీలన
- రోడ్డు ప్రమాద రహిత రంగారెడ్డి జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం: కొత్తూరు సీఐ నాగార్జున రెడ్డి

షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి నవంబర్ 03



రంగారెడ్డి జిల్లాలో షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలలో రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించి, విలువైన ప్రాణాలను కాపాడే లక్ష్యంతో పోలీస్, రవాణా, శాఖ మరియు జాతీయ రహదారులు మరియు రోడ్లు భవనాల శాఖల అధికారులు,సమన్వయంతో,ప్రత్యేక,చర్యలుచేపడుతున్నారు.సుప్రీంకోర్టు ఆదేశాలు, మార్గదర్శకాల మేరకు సేవ్ లైఫ్ ఫౌండేషన్ అందించిన గణాంకాలు, కోఆర్డినేట్ల ఆధారంగా దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి క్షేత్రస్థాయిలో పరిశీలనలు నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా అత్యధిక రోడ్డు ప్రమాదాలు నమోదవుతున్న 100 జిల్లాలను గుర్తించగా, తెలంగాణ రాష్ట్రం నుంచి ఏడు జిల్లాలు ఈ జాబితాలో ఉన్నాయని, అందులో రంగారెడ్డి జిల్లా కూడా ఒకటని అధికారులు తెలిపారు.ఈ నేపథ్యంలో కొత్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తించిన నాలుగు ప్రమాదకర,ప్రాంతాలైన:

కొత్తూరు వై జంక్షన్. నాట్కో జంక్షన్,తిమ్మాపూర్ ఎక్స్ రోడ్

చేగూర్ టీ జంక్షన్, లను కొత్తూరు సీఐ బి. నాగార్జున రెడ్డి, ఎస్ఐ సి. సత్యశీల రెడ్డి సంబంధిత శాఖల అధికారులతో కలిసి,క్షేత్రస్థాయిలోపరిశీలించారు.ఈ సందర్భంగా కొత్తూరు సీఐ బి. నాగార్జున రెడ్డి మాట్లాడుతూ, ఉన్నతాధికారుల ఆదేశాలు మరియు సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించి, ప్రమాదాలకు ప్రధాన కారణాలను విశ్లేషిస్తున్నట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో రోడ్ల పరిస్థితి, ట్రాఫిక్ నిర్వహణ, రహదారి భద్రతకు సంబంధించిన లోపాలను పరిశీలించి, తక్షణమే అవసరమైన చిన్నపాటి మరమ్మతులు, సరిదిద్దే చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

కేవలం తాత్కాలిక చర్యలకే పరిమితం కాకుండా, రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించి జీరో ప్రమాదాల లక్ష్యాన్ని సాధించేందుకు స్వల్పకాలిక మరియు దీర్ఘకాలిక కార్యాచరణ ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు తెలిపారు. అవసరమైన భద్రతా చర్యలు చేపట్టిన అనంతరం సంబంధిత యాక్షన్ టేకెన్ రిపోర్టును ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు వెల్లడించారు.ఆర్టీఏ, నేషనల్ హైవే అథారిటీ, ఆర్ అండ్ బీ శాఖలు, లా అండ్ ఆర్డర్ పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రజల్లో రహదారి భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు, ప్రమాదాల నివారణలో ప్రజలను భాగస్వాములను చేస్తామని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణ కేవలం ప్రభుత్వ శాఖల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సీఐ నాగార్జున రెడ్డి విజ్ఞప్తి చేశారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, అతివేగాన్ని నియంత్రించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించేవారు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలని సూచించారు. రోడ్డు భద్రతకు సంబంధించి పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కొత్తూరు సీఐ బి. నాగార్జున రెడ్డి, జిల్లా రవాణా కార్యాలయ ఇన్‌చార్జి వాసుదేవరావు, సహాయ మోటార్ వాహన తనిఖీ అధికారి బి. స్వాతి, కొత్తూరు ట్రాఫిక్ సీఐ ఉపేందర్, కొత్తూరు ఎస్ఐ సి. సత్యశీల రెడ్డి, ఆర్ అండ్ బీ అధికారి రాజశేఖర్, నేషనల్ హైవే అథారిటీ అధికారులు మరియు ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

వరంగల్ - నల్గొండ - ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదులో అర్హులందరూ భాగస్వాములు కావాలి

కొండా గోపి చింతకాని మండల బిజేపీ అధ్యక్షులు .



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.వరంగల్ – నల్గొండ – ఖమ్మం ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల (గ్రాడ్యుయేట్) ఎమ్మెల్సీ స్థానానికి జరగనున్న ఎన్నికల నేపథ్యంలో, అర్హులైన పట్టభద్రులందరూ పెద్దఎత్తున ముందుకు వచ్చి ఓటరు నమోదు (ఎన్రోల్మెంట్) చేసుకోవాలని చింతకాని మండల బీజేపీ అధ్యక్షులు కొండా గోపీ పిలుపునిచ్చారు.

?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత, నిరుద్యోగులు మరియు పట్టభద్రుల సమస్యలపై నిజమైన పోరాటం చేసే నాయకత్వాన్ని ఎన్నుకోవడంలో ఎమ్మెల్సీ ఎన్నికలు అత్యంత కీలకమైనవని తెలిపారు. గతంలో ఓటు ఉన్నప్పటికీ నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరూ కొత్తగా ఓటరు నమోదు చేసుకోవాలని గుర్తుచేశారు. చింతకాని మండలంలోని ప్రతి గ్రామంలో అర్హులైన గ్రాడ్యుయేట్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, బీజేపీ శ్రేణులు కూడా ఓటరు నమోదు కార్యక్రమంలో క్రియాశీలకంగా పాల్గొని అర్హులకు సహాయం చేయాలని కోరారు.

భూసార పరిరక్షణతోనే అధిక దిగుబడులు

- ఆరుతడి పంటల సాగుపై రైతులకు అవగాహన
- మండల వ్యవసాయ అధికారి శ్వేతకుమారి



సి.కేన్యూస్ మెదక్ జిల్లా ప్రతినిధి కొల్చారం, నవంబర్ 03 భూసారాన్ని కాపాడుకుంటూ పంటల సాగు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి శ్వేతకుమారి రైతులకు సూచించారు. కొల్చారం మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ లతా శ్రీశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో భూసుపోషణ, భూసంరక్షణపై 'ఖేతీ బచావో అభియాన్' కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎల్నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు జొన్న, మొక్కజొన్న, కుసుమ, పొద్దుతిరుగుడు వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, పచ్చిరొట్ట ఎరువులు, జీవ ఎరువులు, సూక్ష్మపోషకాలను వినియోగిస్తూ సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులను పాటించాలని తెలిపారు. తద్వారా భూసారం పెరిగి నేల ఆరోగ్యం కాపాడబడుతుందని వివరించారు.

అలాగే మట్టి నమూనాల సేకరణ, పరీక్షల విధానం, వాటి ద్వారా కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. భూసార పరీక్షల ఆధారంగా పంటలకు అవసరమైన పోషకాలను అందించి, సమతుల్య ఎరువుల వినియోగం చేపట్టాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భూమేష్, రైతులు పాల్గొన్నారు.

చెత్త ఏరుకునే సాకుతో దొంగతనాలు: నలుగురు మహిళల అరెస్ట్, రిమాండ్



సికె న్యూస్ మహబూబాబాద్ జిల్లా (పతినిధి: దుర్గం మురళి : మహబూబాబాద్/కొత్తగూడ :చెత్త, ఖాళీ ప్లాస్టిక్ బాటిళ్లు ఏరుకునే నెపంతో ఇళ్ల వద్దకు వచ్చి, సమయం చూసి వస్తువులు, ఎలక్ట్రిక్ వైర్లు దొంగిలిస్తున్న నలుగురు కిలాడీ మహిళలను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.వార్తా వివరాల్లోకి వెళ్తే:నిన్న మహబూబాబాద్ మండల పరిధిలోని కోనాపురం గ్రామంలో నలుగురు మహిళలు చెత్త ఏరుకునేందుకు వచ్చారు. గ్రామానికి చెందిన కట్కూరి కృష్ణారెడ్డి ఇంటి వద్దకు వెళ్లి తాగడానికి మంచినీళ్లు కావాలని కోరారు. ఆయన నీళ్లు తీసుకురావడానికి ఇంట్లోకి వెళ్లిన వెంటనే, బయట ఉంచిన ఎలక్ట్రిక్ వైరును దొంగిలించి పరారయ్యేందుకు ప్రయత్నించారు. దీనిని గమనించిన బాధితుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన పోలీసులు సదరు నలుగురు మహిళలను అదుపులోకి తీసుకుని, కేసు నమోదు చేసి ఈరోజు రిమాండ్‌కు తరలించారు.

అరెస్టయిన నిందితుల వివరాలు:

1: తూర్పాటి లక్ష్మి (50), భర్త: యాదగిరి, నివాసం: మడికొండ గ్రామం, కాజీపేట మండలం.

2: తూర్పాటి పద్మ, తండ్రి: ఉప్పలయ్య, నివాసం: మడికొండ గ్రామం, కాజీపేట మండలం.

3: కడకంచి సారమ్మ (20), భర్త: మల్లయ్య, నివాసం: శివాజీనగర్, ఉప్పలగట్టు, వరంగల్.

4: సొగాల సమ్మక్క (28), భర్త: ఉప్పలయ్య, నివాసం: శివాజీనగర్, ఉప్పలగట్టు, వరంగల్.

(వీరందరూ బుడగ జంగాలు (ఎస్సీ) వర్గానికి చెందినవారు).

పాత నేరస్థులే..!

ఈ నలుగురు మహిళలపై గతంలోనూ వేర్వేరు జిల్లాల్లో అనేక దొంగతనాల కేసులు నమోదయ్యాయని, జైలుకు కూడా వెళ్లి వచ్చారని పోలీసులు తెలిపారు. శిక్ష అనుభవించి బయటకు వచ్చినప్పటికీ, ప్రవర్తన మార్చుకోకుండా మళ్లీ ఊళ్లమ్మట తిరుగుతూ ఇలాంటి దొంగతనాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు.

పోలీసుల విజ్ఞప్తి:

గ్రామాలు, కాలనీల్లోకి వచ్చే అపరిచిత వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే తక్షణమే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

కొల్చారంలో ఆల్ ఇండియా బంజారా మేళా

ఈనెల 24, 25 తేదీల్లో నిర్వహణ.. దేశ, విదేశాల నుంచి బంజారా ప్రజల హాజరు



సికె న్యూస్ మెదక్ జిల్లా ప్రతినిధి కొల్చారం, నవంబర్ 03 మెదక్ జిల్లా కొల్చారం మండల పరిధిలోని వసురాం తండా ఆతిథ్యంలో ఈ నెల 24, 25 తేదీల్లో కొల్చారంలో ఆల్ ఇండియా బంజారా మేళా నిర్వహించనున్నట్లు బంజారా నాయకులు, వసురాం తండా సర్పంచ్ వినోద్ నాయక్ తెలిపారు. మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మేళా వివరాలను వెల్లడించారు.ఈ సందర్భంగా వినోద్ నాయక్ మాట్లాడుతూ.. జాతీయ స్థాయిలో సుమారు నాలుగు లక్షల మంది బంజారా ప్రజల భాగస్వామ్యంతో బంజారా సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను ప్రతిబింబించేలా సాంస్కృతిక పరిచయ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేళాకు దేశంలోని వివిధ రాష్ట్రాలతో పాటు విదేశాల నుంచి కూడా బంజారా ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారని పేర్కొన్నారు.బంజారా సంస్కృతి, ఐక్యత, సంప్రదాయాల పరిరక్షణే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ మేళాను విజయవంతం చేసేందుకు బంజారా ప్రజలు, వివిధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో సీతారాం తండాకు చెందిన మోహన్ సింగ్, మాజీ ఎంపీటీసీ రామ్ చందర్, అచ్చన్నపల్లి తండా ఎస్టీ సెల్ అధ్యక్షుడు జగన్ నాయక్, సంగాయిపేట మాజీ ఎంపీటీసీ డి. రాజు, మెదక్ గోర్ సేన అధ్యక్షుడు ఎం. మిట్టు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కష్టాలను తీర్చిన గ్రామ సర్పంచులు

- గూడూరులో రోడ్డు నిర్మాణంతో ప్రయాణికుల ఇబ్బందులు.. స్పందించిన సర్పంచ్ లు
- నానాజీపూర్ సర్పంచ్ రాజు సురేఖ గూడూర్ సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా
- ప్రత్యేక రూట్ ను చదును చేయించిన సర్పంచులు దయానంద్ గుప్తా, రాజు సురేఖ



షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం సి కె న్యూస్ ప్రతినిధి రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం పరిధిలోని గూడూరు గ్రామంలో ప్రధాన రహదారి నిర్మాణ,పనులుజరుగుతుండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు,ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని గూడూరు సర్పంచ్ దయానంద్ గుప్తా మరియు నానాజీపూర్ సర్పంచ్ రాజు సురేఖ గమనించారు.వెంటనే వారు స్పందించి ప్రయాణికుల ఇబ్బందులు తొలగించేందుకు చర్యలు చేపట్టారు. గూడూరులో రోడ్డు పనుల కారణంగా ఆర్టీసీ బస్సులు నిలిచిపోకుండా ఉండేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్నారు.నానాజీపూర్ నుండి గూడూరు వెళ్లేందుకు మరో ప్రత్యామ్నాయ మార్గాన్ని గుర్తించి, జేసీబీల సహాయంతో ఆ రహదారిని చదును చేయించారు. దీంతో బస్సులు యధావిధిగా నడిచేందుకు మార్గం సుగమం అయ్యింది.ఈ సందర్భంగా గూడూరు సర్పంచ్ దయానంద్ గుప్తా, నానాజీపూర్ సర్పంచ్ రాజు సురేఖ మాట్లాడుతూ.. రోడ్డు నిర్మాణం పూర్తయ్యే వరకు కొంత ఇబ్బంది ఉంటుందని, అయితే ప్రభుత్వ ఆర్టీసీ బస్సులు క్యాన్సిల్ కాకుండా ఉండేందుకే ఈ ప్రత్యేక రోడ్డు మార్గాన్ని చూపించి చదును చేయించామని తెలిపారు.

సర్పంచ్ లు చేసిన ఈ పనిని గ్రామస్తులు, ప్రయాణికులు అభినందిస్తున్నారు.

తెలంగాణను కరువు రాష్ట్రంగా ప్రకటించాలి



- తక్షణం కరువు నివారణ నిధులు విడుదల చేయాలి
- రుణాలను రీ షెడ్యూల్ చేయాలి- ఉపాధి పనులు చేపట్టాలి
- నిత్యావసరాల బ్లాక్ మార్కెట్ను అరికట్టాలి
- కూనంనేని డిమాండ్
- కరువు ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన సిపిఐ బృందం

సి కే న్యూస్ .ఖమ్మం : తెలంగాణను కరువు రాష్ట్రంగా ప్రకటించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. కేవలం ప్రకటనతో సరిపుచ్చుకోకుండా తక్షణం కరువు నివారణ చర్యలకు నిధులు -విడుదల చేయాలని ఆయన కోరారు. మంగళవారం ఖమ్మం జిల్లాలోని కొణిజర్ల మండలంలో తనికెళ్ల, కొణిజర్ల తదితర కరువు ప్రభావిత మండలాల్లో సిపిఐ బృందం పర్యటించింది. సాగు చేయని పొలాలు, నీటికి నోచుకోని చెరువులను, అధిక ఉష్ణోగ్రతల కారణంగా దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. పలు చోట్ల అడుగంటిన భూగర్భ జలాల స్థితిని తెలుసుకోవడంతో పాటు -రైతులను కరువు పరిస్థితిపై పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తనికెళ్లలో ఏర్పాటు చేసిన మీడియా -సమావేశంలో సాంబశివరావు మాట్లాడుతూ తక్షణం రూ.25వేల కోట్లను కేంద్రం నిధులు విడుదల చేయాలని అప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం కరువు పనులు కొనసాగించేందుకు తన వంతు నిధులు విడుదల చేయాలని ఆయన కోరారు. కరువుకు -సంబంధించి పరస్పర ఆరోపణలు చేయకుండా సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టాలన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రకృతి విపత్తు కారణంగా ఏర్పడిన ఈ పరిస్థితిని అధిగమించేందుకు అన్ని పార్టీలు కృషి చేయాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో ఎల్సినో కారణంగా లోటు వర్షపాతం నమోదైందని చెరువులు, కుంటలకు నీరు చేరలేదని రైతులు వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలు వేయకపోవడంతో సాగు విస్తీర్ణం తగ్గిందని కూనంనేని తెలిపారు. రాష్ట్రంలో గతేడాది ఖరీఫ్ 69.19 లక్షల ఎకరాలలో వరి సాగు చేస్తే ఈఏడాది 57.04 లక్షల ఎకరాలలో మాత్రమే వరి సాగు చేశారని అది కూడా దిగుబడి -పలు చోట్ల తగ్గుతుందన్నారు. ఒక వరి విస్తీర్ణమే 12.15 లక్షల ఎకరాలు తగ్గిందని ఈ దశలో పంటలు సాగు చేయని రైతులను కూడా ఆదుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి కరువుపీడిత గ్రామాల్లో పరిశీలన చేయాలని, పరిహారానికి తక్షణం చర్యలు చేపట్టాలని సాంబశివరావు డిమాండ్ చేశారు. రుణాలను రీ షెడ్యూల్ చేయాలని రెండు లక్షల -రుణమాఫీ కానీ రైతుల రుణాలను ఇప్పుడు మాఫీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుత పరిస్థితుల రీత్యా తాగునీటి ఎద్దడి ఏర్పడే ప్రమాదం ఉందని దీనిని దృష్టిలో ఉంచుకుని ఏర్పాట్లు చేయాలన్నారు. పంచాయతీలకు ప్రత్యేక కరువు నిధులను కేటాయించాలని వివి జీ రాంజీ పథకం ద్వారా పనులు చేపట్టడంతో పాటు పని దినాల సంఖ్యను పెంచాలన్నారు. కూలీ కూడా గిట్టుబాటు అయ్యేవిధంగా చూడాలన్నారు. పశుగ్రాసం కొరత రాకుండా చూడడంతో పాటు చిన్న, సన్నకారు రైతులకు -ఉపయోగపడేవిధంగా ఉపాధి పనులు చేపట్టాలన్నారు. ప్రత్యేకించి కౌలు రైతులను ఆదుకునేందుకు ప్రత్యేక ప్రణాళిక -రూపొందించాలని, వరికి రూ. 30వేలు, వాణిజ్య పంటలకు రూ.50వేలు పరిహారంగా అందించాలని ఆయన కోరారు.

నిత్యావసర వస్తువులను బ్లాక్ మార్కెట్కు తరలించి ప్రజలపై భారాలు మోపుతున్నారని తక్షణం బ్లాక్ మార్కెట్ దారులపై చర్యలు తీసుకోవాలని, 14 రకాల నిత్యావసర వస్తువులను చౌక దుకాణాల ద్వారా సరఫరా చేయాలన్నారు. ప్రస్తుత పంటలను కాపాడేందుకు నిరంతరాయంగా విద్యుత్ను అందించాలని ఆయన కోరారు. మీడియా సమావేశంలో రాష్ట్ర రైతు సంఘం -అధ్యక్షులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు దొండపాటి రమేష్, రైతు సంఘం నాయకులు రవీంద్రబాబు, మిడికంటి వెంకటరెడ్డి, తోట రామాంజనేయులు, మండల కార్యదర్శి గడల భాస్కర్ పాల్గొన్నారు.

హాథిరాం మహారాజ్ వారసత్వ ఆస్తుల పరిరక్షణకు ప్రత్యేక ట్రస్ట్ బోర్డు ఏర్పాటు చేయాలని గవర్నర్‌కు విజ్ఞప్తి!



సి కె న్యూస్ ప్రతినిది బంజారా సేవాదళ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించాము.శ్రీ హాథిరాం మహారాజ్ కి సంబంధించిన భూములు, వారసత్వ ఆస్తుల పరిరక్షణకు ప్రత్యేక ట్రస్ట్ బోర్డును ఏర్పాటు చేయాలని, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలిలో బంజారా సమాజానికి శాశ్వత ప్రాతినిధ్యం కల్పించేలా ప్రభుత్వానికి సిఫారసు చేయాలని గవర్నర్ ని కోరారు.ఈ కార్యక్రమంలో బంజారా సేవాదళ్ గౌరవ అధ్యక్షులు సంగారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర రాథోడ్ , గౌరవ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ అజయ్ నాయక్ , రాష్ట్ర అధ్యక్షులు రఘురాం రాథోడ్ , వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్ రాథోడ్ , రాష్ట్ర కమిటీ సభ్యులు శివ నాయక్ పాల్గొన్నారు

బెల్ట్‌షాపులపై పోలీసుల మెరుపు దాడులు!

మద్యం సీజ్ ఇద్దరిపై రెండు కేసులు నమోదు



మల్లకల్ నవంబర్ 3:జోగులాంబ గద్వాల జిల్లా, మల్లకల్ మండలం పెద్దపల్లి గ్రామంలో బెల్ట్‌షాపులు, సిట్టింగ్‌ల నిర్వహణపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో ఉలవ తిమ్మప్ప, బండి శీను నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న బెల్ట్‌షాపులపై మల్లకల్ ఎస్సై కె. శ్రీహరి ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు.

ఈ తనిఖీల్లో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి రెండు కేసులు నమోదు చేసినట్లు సమాచారం.గ్రామాల్లో అక్రమ మద్యం విక్రయాలు, బెల్ట్‌షాపుల నిర్వహణపై నిరంతరం నిఘా కొనసాగిస్తామని ఎస్సై కె. శ్రీహరి స్పష్టం చేశారు. ముఖ్యంగా యువత మద్యానికి బానిస కాకుండా, కుటుంబాలు ఆర్థికంగా మరియు సామాజికంగా నష్టపోకుండా ఉండేందుకు బెల్ట్‌షాపులపై తనిఖీలు ముమ్మరం చేస్తున్నట్లు తెలిపారు.అక్రమ మద్యం విక్రయాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

బాధిత కుటుంబనీకి భరోసానిచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



సికె న్యూస్ నవంబర్ 3 మహబూబాబాద్ జిల్లా (పతినిధి:దుర్గం మురళి అనారోగ్యంతో అకాల మరణం చెందిన బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండంత అండగా నిలిచారు. పరామర్శించడమే కాకుండా ఆర్థిక సహాయం అందించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు.కొత్తగూడ మండలం దుర్గారాం గ్రామానికి చెందిన వజ్జ కీర్తన అనే అమ్మాయి తీవ్ర అనారోగ్య కారణాలతో ఇటీవల మృతి చెందింది. ఈ విషయం తెలిసిన వెంటనే రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క స్పందించారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని కాంగ్రెస్ నాయకులను ఆదేశించారు.(మంత్రి సీతక్క ఆదేశాలోరకు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ రూపుసింగ్‌సూచనలతో స్థానిక నాయకులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కీర్తన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ, వారి కుటుంబానికి తమ సానుభూతిని తెలిపారు.అనంతరం బాధిత కుటుంబానికి తక్షణ సహాయంగా రూ. 12,000/- (పన్నెండు వేల రూపాయల) ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కష్ట సమయంలో పార్టీ మరియు ప్రభుత్వం బాధిత కుటుంబానికి తోడుగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని నాయకులు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ నాయకులు కాయితోజు ఉపేంద్ర చారి, గ్రామ కమిటీ అధ్యక్షులు వజ్జ సాగర్,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలకు శుభవార్త త్వరలో చటాన్ పల్లి రైల్వే బ్రిడ్జి పనులు ప్రారంభం

- ఎంపీ డీకే అరుణ ప్రాద్బళం తో రైల్వే బ్రిడ్జి పనులకు కేంద్ర రైల్వే శాఖ ముందుకు
- ఎంపీ డి కే. అరుణ గారికి కృతజ్ఞతలు.... బీజేపీ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి
- పనులు చేసే చేతకాక చేతులెత్తెసిన ఎమ్మెల్యే శంకర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి
- ఖబర్దార్ కామ్రేడ్ లను పక్కన పెట్టుకొని ప్రెస్ మీట్ లు చేయడం ఆపండి
- ఖబర్దార్ కామ్రేడ్ లు ముందు ప్రజలకు అవసరమయ్యే పనులు చేయండి నాలుకలు తరువాత చిరుదురు గాని
- పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి నవంబర్ 03ఎన్నో ఏండ్లుగా ఆగిన చటాన్ పల్లి రైల్వే బ్రిడ్జి పనులు ఎట్టకేలకు త్వరలో ప్రారంభం కానుందని బీజేపీ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ ఆఫీస్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ డీకే అరుణ చొరవతో నేను రైల్వే కార్యాలయానికి వెళ్లి అధికారులతో మాట్లాడం జరిగిందని ఈ సందర్భంగా రైల్వే సేఫ్టీ ప్రాజెక్ట్ అధికారులు రానున్న వారం రోజుల్లో 20 ూూ భూసేకరణ నోటిఫికేషన్ ప్రచురించునున్నట్లు ఆ తరువాత టెండర్లు వేసి 30 రోజులలో పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని ూూ జజూ మురళి కృష్ణ కుమార్ తెలిపారని అన్నారు.కేంద్ర ప్రభుత్వం రైల్వే బ్రిడ్జి పనులు చేయడానికి ముందుకు వచ్చిందని తెలిపారు. త్వరలోనే సర్వే నిర్వహించడం జరుగుతుందని వెంటనే బ్రిడ్జ్ నిర్మాణ పనులు ప్రారంభం కానుందని అన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు.

పనులు చేసే చేతకాక చేతులెత్తెసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ఎమ్మెల్యే అయినా వెంటనే బ్రిడ్జి పనులు చేయిస్తానని మాట ఇచ్చిన ఎమ్మెల్యే శంకర్ దానిపై పూర్తిగా అవగాహన లేకుండా రాష్ట్రం బడ్జెట్ ఇవ్వడం లేదని చేతులెత్తెసారని మా వల్ల కాదని రైల్వే డిపార్ట్మెంట్ వారికీ లెటర్ రాసారని డిపార్ట్మెంట్ వారే తమకు ఈ విషయం తెలియజేశారాని బీజేపీ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. అవగాహన లేకుండానే ప్రజలకు బ్రిడ్జి పనులు చేయిస్తానని మాట ఇచ్చిన ఎమ్మెల్యే ఇప్పుడు మాట తప్పి చేతులెత్తెసారని దానికి ఆయన ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఖబర్దార్ కామ్రేడ్ ల లొల్లి ఎక్కువ పని తక్కువ ఎమ్మెల్యే గారు ఖబర్దార్ కామ్రేడ్ లను కాస్త అదుపులో పెట్టండి ప్రజల సమస్యలపై పోరాడుతు ఇట్టి సమస్యలను ఎమ్మెల్యే గారి ద్రుష్టి కి తీసుకువస్తే దానిని పరిష్కారం చూపాలి కానీ కొంతమంది ఎమ్మెల్యే దగ్గర ఉన్న ఖబర్దార్ కామ్రేడ్ లు ప్రెస్ మీట్ లు పెట్టి ఖబర్దార్ అంటు నాలుక చీరెస్తామని చెప్పడం ఎంతవరకు సబబు అని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గం లో ఏ సమస్యలపై గొంతు విప్పిన ఈ ఖబర్దార్ కామ్రేడ్ లు ప్రెస్ మీట్ లు పెట్టి బెదిరించడం ఏమిటని అన్నారు. ముందు ప్రజల సమస్యలు తీర్చండి తరువాత నాలుకలు చిరుదురు గాని అంటు సంచలన వ్యాఖ్యలు చేశారు ఇప్పటికైనా ఎమ్మెల్యే గారు ఈ ఖబర్దార్ కామ్రేడ్ లను అదుపులో పెట్టుకుంటే మంచిదని ప్రజలు తిరుగబడి నాలుకలు చిర్చే సమయం దగ్గరలో ఉందని అన్నారు.ఈ మీడియా సమావేశం లో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

రాఘవేంద్ర కాలనీ 9వ వార్డు నందు నిర్మాణం అవుతున్న బస్తీ దౌకాన



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :రాఘవేంద్ర కాలనీ 9వ వార్డు నందు నిర్మాణం అవుతున్న బస్తీ దౌకాన పనులను పరిశీలించిన గద్వాల మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్ తొమ్మిదో వార్డ్ కౌన్సిలర్ రామలింగేశ్వర కాంళ్లే పనులు త్వరగా పూర్తిచేయాలని అతి త్వరలో ప్రజలకు హాస్పిటల్ ను అందుబాటులోకి తేవాలని తెలియజేశారు అదే విధంగా వార్డులో ఉన్నటువంటి పలు సమస్యలను కౌన్సిలర్ రామలింగేశ్వర కాంళ్లే దృష్టికి తేవడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో తొమ్మిదో వార్డ్ ఆఫీసర్ శంకర్ నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వంట భాస్కర్ మేడం రామకృష్ణ శ్రీనివాస్ యాదవ్ జగన్ వీరన్న మహమ్మద్ నాగేష్ రాజేష్ తిరుమల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

కూటమి అభ్యర్థులను గెలిపించండి గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం.







ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్.

మునగపాక, సి కె న్యూస్ ప్రతినిది నవంబర్ 03: మండలంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని, విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా యలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మునగపాక మండలంలో విస్తృతంగా పర్యటించారు. చూచుకొండ, యాదగిరి పాలెం, గణపర్తి, మెల్లిపాక, మడకపాలెం, గ్రామాల్లో పర్యటిస్తూ కూటమి ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ అభ్యర్థిని పెంటకోట స్వాతి ని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.పర్యటనలో భాగంగా ఆయా గ్రామాల్లోని వినాయక ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే కు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో విద్యావంతులు, సేవాభావం కలిగిన అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారని, అలాంటి వారు రాజకీయాల్లోకి వస్తే సమాజంలో మంచి మార్పులు తీసుకురాగలరని అన్నారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో గ్రామాల అభివృద్ధి నిర్లక్ష్యానికి గురైందని, రహదారులు, డ్రైనేజీలు, తాగునీటి సమస్యలను పట్టించు కోలేదని విమర్శించారు. గతంలో అచ్చుతాపురం నుంచి అనకాపల్లి వెళ్లే రహదారి అధ్వానంగా ఉండేదని, కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత రహదారుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. అచ్చుతాపురంలో ఫ్లైఓవర్ నిర్మాణం వంటి కీలక అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. మునగపాక మండలాన్ని అభివృద్ధిలో నంబర్ వన్ గా నిలపడమే లక్ష్యం.మునగపాక మండలాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలపడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, సాగునీటి కాలువల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించిందని తెలిపారు. జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ గోదావరి తాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.మునగపాక మండలంలో పాఠశాలలు, ఆసుపత్రులు, ఇతర మౌలిక సదుపాయాలను మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఎప్పుడూ కక్షపూరిత రాజకీయాలకు పాల్పడలేదని, ఎలమంచిలి నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.
మునగపాక మండలంలో ఇప్పటికే సీసీ రోడ్లు, డ్రైనేజీలు, కాలువల నిర్మాణం సహా అనేక అభివృద్ధి పనులు చేపట్టామని, మరిన్ని నిధులు తీసుకొచ్చి పనులు పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో అనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, పలు పనులను ప్రారంభించామని వివరించారు. అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ల రూపంలో ప్రతి నెలా ప్రభుత్వం భారీగా నిధులు అందిస్తోందని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి మరింత వేగవంతం కావాలంటే స్థానిక సంస్థల్లో ఎన్నికలు. కూటమి అభ్యర్థులు గెలవడం అవసరమని ఎమ్మెల్యే అన్నారు. జనసేన పార్టీ గాజు గ్లాసు గుర్తుకు, తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామాల ప్రజలు, యువత, పెద్దలు, కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

కూటమిపై ప్రజల నమ్మకానికి నిదర్శనం గంటా.



విశాఖపట్నం, సి కె న్యూస్ ప్రతినిది: ప్రజల ఆశలు, ఆకాంక్షలకు జీవీఎంసీ ఎన్నికల ఫలితాలు అద్దం పట్టాయని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు అన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అభివృద్ధి.. సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల మద్దతు, ఆశీర్వాదం ఉందని మరోసారి నిరూపిత మైందని మంగళవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పోలింగ్ శాతం తక్కువైనా.. పని చేసే ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలిచారన్నారు. యువ మేయర్ గా అత్యధిక మెజారిటీతో ఎన్నికైన ముక్కా శ్రావణి విశాఖను విశ్వ నగరంగా అభివృద్ధి చేయడంలో కీలక భూమిక పోషించాలని ఆకాంక్షించారు. 2019 లో వైసీపీ గాలిలో సైతం టీడీపీ తూర్పు, పశ్చిమ, ఉత్తర, దక్షిణ స్థానాలను గెలిచి విశాఖలోకి ఆ పార్టీని రానివ్వలేదని గుర్తు చేశారు. జీవీఎంసీ పరిధి లోని గాజువాక, భీమిలి, పెందుర్తి నియోజకవర్గాలు రాష్ట్ర స్థాయిలో అత్యధిక మెజారిటీ సాధించి 1, 2, 4 స్థానాల్లో నిలిచాయన్నారు. అదే ఫలితాన్ని తిరగరాసిన మేయర్ అభ్యర్థి శ్రావణికి.. కార్పొరేటర్ అభ్యర్థులకు, కూటమి శ్రేణులకు గంటా అభినందనలు తెలిపారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి మరోసారి పట్టం కట్టిన విశాఖ ప్రజానీకానికి కృతజ్ఞతలు చెప్పారు.

విశాఖ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారు..

- వైసీపీకి మరోసారి నిరాశే ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్.
- 'సేవ్ వైజాగ్' కాదు.. 'సేవ్ వైసీపీ' అని నినాదం పెట్టుకోండి ఎమ్మెల్యే వంశీకృష్ణ.





విశాఖపట్నం, సి కె న్యూస్ ప్రతినిది జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎంపీ శ్రీ భరత్, ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు, వేపాడ చిరంజీవి, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నిక అయిన ముక్కా శ్రావణి, ఇతర నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవీఎంసీ ఎన్నికల్లో వైసీపీ 'సేవ్ వైజాగ్' నినాదంతో ప్రజల ముందుకు వచ్చిందని, అయితే ఆ పార్టీ వాస్తవ పరిస్థితిని చూస్తే 'సేవ్ వైసీపీ' అనే నినాదం పెట్టు కోవాల్సిన పరిస్థితి ఉందని వ్యాఖ్యానించారు. 'సేవ్ వైజాగ్' కంటే 'సేవ్ వైసీపీ' అనే నినాదమే ఆ పార్టీకి ఇప్పుడు అవసరమని ఎద్దేవా చేశారు.ప్రజలు మరోసారి కూటమి పై విశ్వాసం ఉంచి పట్టం కట్టారని, అభివృద్ధికి తమ ఓటు ద్వారా మద్దతు తెలిపారని పేర్కొన్నారు. వైసీపీ చేసిన దుష్ప్రచారాలను ప్రజలు విశ్వసించకుండా, విశాఖపట్నం భవిష్యత్తు, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని కూటమికి మద్దతుగా నిలిచారని తెలిపారు. ప్రజలు ఇచ్చిన ఈ తీర్పు కూటమి ప్రభుత్వం పై ఉన్న నమ్మకానికి ప్రతిబింబమని, ఇదే స్ఫూర్తితో విశాఖ అభివృద్ధికి మరింత కృషి చేస్తూ ముందుకు సాగుతామని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ స్పష్టం చేశారు.


అపోలో ఆసుపత్రికి అరుదైన ఘనత.

డాక్టర్ అబ్దుల్ ఖాన్ ఏడు పరిశోధనా పత్రాలు ఐఓఏసీఓఎన్ పురస్కారానికి ఎంపిక.



విశాఖపట్నం, సి కె న్యూస్ ప్రతినిది.విశాఖపట్నం అపోలో ఆసుపత్రి ఆర్థోపెడిక్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ అబ్దుల్ డి. ఖాన్ సమర్పించిన ఏడు వైద్య పరిశోధనా పత్రాలు ప్రతిష్ఠాత్మక డాక్టర్ కె.పి.శ్రీవాస్తవ మెడల్ అవార్డు విభాగంలో ప్రదర్శనకు ఎంపికయ్యాయి. డిసెంబర్ లో అహ్మదాబాద్ లో జరగనున్న ఇండియన్ ఆర్థోపెడిక్ అసోసియేషన్ వార్షిక జాతీయ సదస్సు (ఐఓఏసీఓఎన్)లో ఈ పరిశోధనా పత్రాలను ప్రదర్శించ నున్నారు. ఒకే వైద్యుడు సమర్పించిన ఏడు పత్రాలు ఈ పురస్కార విభాగంలో ఎంపిక కావడం అరుదైన ఘనతగా వైద్య వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ మేరకు ఇండియన్ ఆర్థోపెడిక్ అసోసియేషన్ శాస్త్రీయ కమిటీ అధికారికంగా లేఖ ద్వారా తెలియ జేసింది. మోకాలు, భుజం కీళ్లకు సంబంధించిన ఆధునిక ఆర్థ్రోస్కోపిక్ చికిత్సా విధానాలపై రెండేళ్ల ఫాలోఅప్ ఫలితాలను ఈ పరిశోధనలు వివరిస్తున్నాయి. మెనిస్కస్ రిపేర్, ఏసీఎల్ రీకన్ స్ట్రక్షన్, రొటేటర్ కఫ్ రిపేర్ వంటి శస్త్ర చికిత్సల ఫలితాలతో పాటు మోకాలు, తుంటి కీళ్ల అరిగిపోవడం (ఆస్టియో ఆర్థరైటిస్) చికిత్సలో ఆర్థోబయాలజిక్స్ వినియోగంపై స్వల్పకాలిక ఫలితాలను విశ్లేషించారు. ఈ చికిత్సలు పొందిన రోగులందరిలో మంచి పనితీరు, కదలికల సామర్థ్యం మెరుగు పడినట్లు పరిశోధనల్లో వెల్లడైంది. ఈ సందర్భంగా అపోలో ఆసుపత్రి విశాఖపట్నం సీఓఓ డాక్టర్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఈ గుర్తింపు అధునాతన ఆర్థోపెడిక్ చికిత్సలు, వైద్య పరిశోధనలు, విద్యా రంగంలో అపోలో అందిస్తున్న సేవలకు నిదర్శనమని పేర్కొన్నారు.

మళ్లీ టాలీవుడ్‌లోకి ఇమ్రాన్ హష్మీ



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన 'ఓజీ' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ మరోసారి టాలీవుడ్ ఆడియెన్స్‌ను పలకరించేందుకు సిద్ధమవుతున్నారు. అయితే ఈసారి విలన్‌గా కాకుండా ప్రధాన పాత్రలో ఓహారర్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆ సినిమానే'రూహ్'. మయాంక్ శర్మ దర్శకత్వం వహిస్తున్న చిత్రానికి సంబంధించిన మోషన్ పోస్టర్‌ను తాజాగా విడుదల చేశారు. 'డీపర్ ద ఫియర్.. బిగ్గర్ ద మ్యూజిక్'(భయం ఎంత లోతుగా ఉంటే.. సంగీతం అంత గొప్పగా ఉంటుంది) అనే ఆసక్తికరమైన ట్యాగ్‌లైన్‌తో వచ్చిన పోస్టర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. హారర్, రొమాన్స్, భావోద్వేగాలను సంగీతంతో మేళవించి ఓ భిన్నమైన అనుభూతిని అందించడమే ఈ సినిమా లక్ష్యంగా కనిపిస్తోంది. ఈ ప్రాజెక్టులో మరో ఆసక్తికరమైన అంశమేమిటంటే.. ఇమ్రాన్‌కు సంగీతంతో ఉన్న అనుబంధాన్ని కూడా ఈ సినిమా ప్రత్యేకంగా ఆవిష్కరించనుంది. సంగీతం కథలో కీలక భాగంగా ఉండబోతోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ టిప్స్ ఫిల్మ్స్, టిప్స్ మ్యూజిక్ ఈ ప్రాజెక్టులో భాగస్వాములయ్యాయి. అయితే ఇమ్రాన్ స్వయంగా సంగీతం అందిస్తున్నారనే విషయాన్ని చిత్రబృందం ప్రకటించలేదు. విశాల్ కపూర్‌తో కలిసి దర్శకుడు మయాంక్ శర్మ కథను సిద్ధం చేశారు. విక్డ్ ఫిల్మ్స్ నిర్మాణంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని 2027లో థియేటర్లలోకి తీసుకురానున్నారు. హిందీతో పాటు తెలుగు, తమిళ భాషల్లోనూ విడుదల చేయనున్నారు. మరి 'ఓజీ'లో తన విలనిజంతో ఆకట్టుకున్న ఇమ్రాన్.. 'రూహ్'తో హారర్ జానర్‌లో ఎలాంటి మ్యాజిక్ చేస్తారో చూడాలి!

హాట్ స్టార్!





రెండు కాదు.. మూడట


ప్రస్తుతం భారతీయ సినీ పరిశ్రమలోనే కాదు.. ప్రపంచవ్యాప్తంగా సినీ అభిమానుల్లో ఆసక్తి రేకెత్తిస్తున్న భారీ ప్రాజెక్ట్ 'రామాయణ'. బాలీవుడ్ దర్శకుడు నితేశ్ తివారీ తెరకెక్కిస్తున్న ఈ పౌరాణిక ఇతిహాసంలో రణబీర్ కపూర్ శ్రీరాముడిగా, సాయిపల్లవి సీతగా, యష్ రావణుడిగా కనిపించనున్నారు. ఇప్పటికే రెండు భాగాలుగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు ప్రకటించిన మేకర్స్.. తాజాగా మరో ఆసక్తికరమైన విషయాన్ని వెల్లడించారు. దీంతో 'రామాయణ' మూడో భాగం కూడా ఉంటుందా? అనే చర్చ మొదలైంది. తాజాగా నిర్మాత నమిత్ మల్హోత్రా చేసిన వ్యాఖ్యలు ఈ ఊహాగానాలకు బలం చేకూర్చాయి. నిజానికి తొలుత 'రామాయణ'ను మూడు భాగాలుగా తెరకెక్కించాలని భావించామని, ఆ తర్వాత సృజనాత్మక కారణాలతో రెండు భాగాలకే పరిమితం చేయాలని నిర్ణయించుకున్నామని ఆయన తెలిపారు. అయితే ప్రస్తుతం చిత్రీకరణ కొనసాగుతున్న నేపథ్యంలో.. తొలి భాగానికి ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల నుంచి వచ్చే స్పందన, అభిప్రాయాలను పరిశీలించిన తర్వాత మరోసారి ఈ నిర్ణయంపై చర్చించే అవకాశం ఉందని స్పష్టం చేశారు. మరోవైపు రణబీర్ కపూర్ కూడా రెండో భాగానికి సంబంధించి ఇప్పటికే 50 శాతం చిత్రీకరణ పూర్తయినట్లు వెల్లడించారు. ఇంటర్వ్యూలో అయన చేసిన వ్యాఖ్యలు కూడా మూడో భాగంపై ఆసక్తిని పెంచాయి. అయితే ఇప్పటివరకు మూడో భాగం నిర్మాణంపై అధికారిక నిర్ణయం వెలువడలేదు. ఇక ఈ చిత్రంలో సన్నీ డియోల్ హనుమంతుడిగా, రవీ దూబే లక్ష్మణుడిగా నటిస్తున్నారు. హన్స్ జిమ్మర్, ఏఆర్ రెహమాన్ తొలిసారిగా కలిసి ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నారు. నవంబర్ 5, 2026న తొలి భాగం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. మరి ప్రేక్షకుల స్పందన 'రామాయణ' కథను మరో అధ్యాయానికి తీసుకెళ్తుందా? ప్రస్తుతం ఇదే ఆసక్తికరమైన ప్రశ్నగా మారింది.

సూర్య 50వ సినిమాకు క్రేజీ డైరెక్టర్..

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఇప్పటికే తన 47వ చిత్రంగా 'సీక్'తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఆయన.. మరోవైపు 48వ సినిమాను కూడా పట్టాలెక్కించారు. ఈ నేపథ్యంలో సూర్య కెరీర్‌లో ఎంతో ప్రత్యేకమైన 50వ సినిమాపై ఆసక్తికరమైన చర్చ మొదలైంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ కోసం పలువురు దర్శకుల పేర్లు తెరపైకి వస్తుండగా.. తాజాగా దర్శకుడు అరుణ్ మాదేశ్వరన్ పేరు వినిపిస్తోంది. తనదైన రా అండ్ రస్టిక్ మేకింగ్, విభిన్నమైన యాక్షన్ ఎపిసోడ్స్‌తో గుర్తింపు తెచ్చుకున్న అరుణ్‌తో సూర్య సినిమా చేస్తే అది ఆసక్తికరమైన కాంబినేషన్ అవుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఈ కాంబినేషన్‌పై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. అంతేకాదు, సూర్య 50వ సినిమాపై గతంలోనూ లోకేశ్ కనగరాజ్, మారి సెల్వరాజ్‌పంటి దర్శకుల పేర్లు వినిపించాయి. దీంతో ఈ ప్రాజెక్ట్ ఎవరితో తెరకెక్కుతుందనే అంశం ప్రస్తుతం కోలీవుడ్‌లో ఆసక్తికరంగా మారింది. మరోవైపు సూర్య ప్రస్తుతం జీతూ మాధవన్ దర్శకత్వంలో రూపొందిన 'సీక్' విడుదల కోసం ఎదురుచూస్తున్నారు. నవంబర్ 6న ఈ చిత్రం థియేటర్లలోకి రానుంది. ఆ తర్వాత టీజే జ్ఞానవేల్ దర్శకత్వంలోని 48వ సినిమా పనులు కొనసాగనున్నాయి. మరి సూర్య 50వ సినిమా విషయంలో వినిపిస్తున్న ఈ తాజా కాంబినేషన్ నిజమవుతుందా? లేక మరో దర్శకుడు ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులోకి వస్తారా? అన్నది అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే.



'వృషకర్మ' ప్రమోషన్స్‌లో సైలెన్స్..



అక్కినేని యువ హీరో నాగచైతన్య నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వృషకర్మ'పై ప్రేక్షకుల్లో మంచి ఆసక్తి నెలకొంది. 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ వర్మ దండు దర్శకత్వంలో రూపొందుతున్న ఈ మిస్టికల్ యాక్షన్ అడ్వెంచర్ థ్రిల్లర్‌లో మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తున్నారు. డిఫరెంట్ కాన్సెప్ట్‌తో రూపొందుతున్న ఈ సినిమా డిసెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. అయితే సినిమా విడుదలకు సమయం దగ్గరపడుతున్న కొద్దీ ప్రమోషన్స్‌పై అభిమానుల దృష్టి పడింది. ముఖ్యంగా సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తున్నారు. ఇతర చిత్రాల నుంచి వరుసగా పాటలు, ప్రమోషనల్ కంటెంట్ వస్తుండటంతో 'వృషకర్మ' విషయంలోనూ అదే స్థాయిలో అప్‌డేట్స్ కావాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ఇదిలా ఉంటే.. ఈ ఎదురుచూపులకు తెరదించుతూ మేకర్స్ అక్టోబర్ 28న ఓ చిన్న మ్యూజిక్ టీజర్‌ను విడుదల చేశారు. 'స్వాగ్ ఆఫ్ అర్జున్' పేరుతో తొలి పాటను తీసుకురాబోతున్నట్లు వెల్లడించారు. సంగీత దర్శకుడు అజనీష్ లోకనాథ్ అందించిన ట్యూన్‌కు సంబంధించిన చిన్న క్లిప్‌ను కూడా వినిపించారు. అయితే పాట విడుదల తేదీని మాత్రం ఇంకా ప్రకటించలేదు. బీవీఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో స్పర్ష్ శ్రీవాస్తవ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. భారీ స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమాకు అజనీష్ లోకనాథ్ సంగీతం ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. మరి 'స్వాగ్ ఆఫ్ అర్జున్' పాటను ఎప్పుడు విడుదల చేస్తారు? రానున్న రోజుల్లో ప్రమోషన్స్‌ను ఏ స్థాయిలో నిర్వహిస్తారు? అన్నది ఆసక్తికరంగా మారింది.

నా ఆలోచనలను సరిగ్గా చెప్పలేకపోతున్నా..

సహజ నటనతో దక్షిణాది ప్రేక్షకుల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న కథానాయక సాయిపల్లవి. గ్లామర్ కంటే నటనకు, పాత్రకు ప్రాధాన్యత ఇచ్చే ఆమె.. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. 'ఫిదా', 'లవ్ స్టోరీ', 'శ్యామ్ సింగరాయ్', 'విరాటపర్వం', 'తండేల్' వంటి సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు మరింత చేరువయ్యారు. అయితే సినిమాల పరంగా ప్రశంసలు అందుకునే సాయిపల్లవి.. అప్పుడప్పుడు తన వ్యాఖ్యలతోనూ వార్తల్లో నిలుస్తుంటారు. గతంలో 'విరాటపర్వం' ప్రమోషన్ల సందర్భంగా హింసకు సంబంధించిన అంశంపై ఆమె చేసిన వ్యాఖ్యలు పెద్ద చర్చకు దారితీశాయి. తాజాగా 'రామాయణ' సినిమా ప్రమోషన్లలో రావణుడి పాత్ర గురించి ఆమె చేసిన వ్యాఖ్యలు కూడా సోషల్ మీడియాలో భిన్నాభిప్రాయాలకు కారణమయ్యాయి. రావణుడిలోనూ కొన్ని మంచి లక్షణాలు ఉన్నాయని, మనలోని చెడు లక్షణాలను గుర్తించి మార్చుకోవాలని ఆమె చెప్పిన మాటలపై కొందరు విమర్శలు చేయగా, మరికొందరు ఆమె వ్యాఖ్యలను సమర్థించారు. ఇలాంటి నేపథ్యంలో తనలో మెరుగుపరుచుకోవాల్సిన నైపుణ్యం గురించి సాయిపల్లవి చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. తన మనసులోని ఆలోచనలను ఇతరులకు స్పష్టంగా అర్థమయ్యేలా వ్యక్తపరచడంలో కొన్నిసార్లు ఇబ్బంది పడుతుంటానని ఆమె చెప్పినట్లు సమాచారం. తాను చెప్పాలనుకున్న విషయానికి, ఇతరులు అర్థం చేసుకునే విధానానికి మధ్య ఒక్కోసారి వ్యత్యాసం ఏర్పడుతోందని ఆమె అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. ఒక నటిగా తన మాటలకు ఎక్కువ ప్రాధాన్యత లభిస్తుందని, అందుకే తన భావాలను మరింత స్పష్టంగా వ్యక్తపరచుకోవాల్సిన అవసరం ఉందనే విషయాన్ని ఆమె గుర్తించినట్లు ఈ ఇంటర్వ్యూ వ్యాఖ్యలు సూచిస్తున్నాయి. తనలోని ఈ అంశాన్ని మెరుగుపరుచుకోవాలనుకోవడం ఇప్పుడు అభిమానుల్లో చర్చనీయాంశంగా మారింది. ఏదేమైనా, తన అభిప్రాయాలను వ్యక్తపరిచే విషయంలో మరింత స్పష్టత సాధించాలనే సాయిపల్లవి ఆలోచన ఆసక్తికరంగా కనిపిస్తోంది.



పాట బాగుంది.. విజువల్స్ బాలేవు!

బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్, స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె జంటగా నటిస్తున్న భారీ యాక్షన్ ఎంటర్టైనర్ 'కింగ్'పై ఇప్పటికే భారీ అంచనాలున్నాయి. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాతో షారుఖ్ మరోసారి బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో తాజాగా విడుదలైన 'తూ మిల్ జాయే' పాట సినిమాపై ఒక్కసారిగా చర్చకు తెరలేపింది. షారుఖ్ పుట్టిన రోజు సందర్భంగా విడుదలైన ఈ పాటకు సంగీతం పరంగా మంచి స్పందన లభిస్తోంది. అరిజిత్ సింగ్ గాత్రం, షారుఖ్-దీపిక కెమిస్ట్రీ, ఎడ్ షీరన్ ఇంగ్లిష్ ర్యాప్ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. అయితే పాటలోని విజువల్స్ మాత్రం సోషల్ మీడియాలో విమర్శలకు కారణమవుతున్నాయి. ముఖ్యంగా కొన్ని సన్నివేశాల్లో బ్యాక్‌గ్రౌండ్ విజువల్స్, సీజీఐ, వీఎఫ్ఎక్స్ పనితీరుపై నెటిజన్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సహజమైన లొకేషన్లలో చిత్రీకరించిన సన్నివేశాలు కూడా తెరపై గ్రీన్ స్క్రీన్ షాట్ల మాదిరిగా కనిపిస్తున్నాయని కామెంట్స్ చేస్తున్నారు. అవసరానికి మించి డిజిటల్ ఎఫెక్ట్స్ ఉపయోగించడం వల్ల విజువల్స్‌లో సహజత్వం తగ్గిపోయిందని విమర్శిస్తున్నారు. షారుఖ్ ముఖంపై చేసిన డిజిటల్ మార్పులు కూడా కొందరికి నచ్చలేదు. అయితే పాటలోని సంగీతం, ప్రధాన జంట కెమిస్ట్రీని మెచ్చుకుంటున్నవారూ ఉన్నారు. మొత్తానికి పాటకు మిశ్రమ స్పందన లభిస్తోంది. ఈ సినిమాకు సంబంధించిన వీఎఫ్ఎక్స్ పనులను మరింత మెరుగుపరుస్తారా? థియేటర్లలో ప్రేక్షకులకు మెరుగైన విజువల్ అనుభూతిని అందిస్తారా? అన్నది చూడాలి. షారుఖ్, సుహానా ఖాన్, దీపికా పదుకొణె, అభిషేక్ బచ్చన్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రం డిసెంబర్ 24న క్రిస్మస్ కానుకగా విడుదల కానుంది.

